మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి- మంచిర్యాల- కొమురంభీమ్

ఆదివారం 7 జనవరి | 2018 | పేజీలు : 16



కొండగట్టు ఆలయ అభివృద్ధికి చర్యలు

జగిత్యాల కలెక్టర్ శరత్

వివరాలు 2 లో









మారనున్న రాజకీయ ముఖ-చిత్రం

- ఈ సారి నడిపెల్లికి టికెట్ లేనట్లే..?
- పొరుగు జిల్లాకు చెందిన నేత రంగంలోకి
- దాదాపు ఆయనకే టికెట్ ఖరారు..!

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 6, (మనం న్యూస్): వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మంచిర్యాల రాజకీయ ముఖచిత్రం మారనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా లక్షెట్టిపేట అసెంబ్లీ స్థానం నుండి ఈసారి కొత్త వారికే అవకాశం ఉంది. సిట్టింగ్ శాసనసభ్యులుగా ఉన్న నడిపెల్లి దివాకర్‌రావును బరి నుండి తప్పించేందుకు ఇప్పటి నుండే వ్యూహ ప్రతివ్యూహాలు మొదలవడం పార్టీలో సంచలనం రేపుతోంది. ఈ దిశగా ఇప్పటికే పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మూడు సార్లు ఈ నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన దివాకర్‌రావు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మిగతా 2లో...

ప్రజా వ్యతిరేఖ విధానాలపై

పోరాటం చేస్తాం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

2 లో



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్



2 లో

భగీరథ పనుల పరిశీలన

- 30లోగా తాగునీరు సరఫరా
- రూ.21వేల కోట్లతో 24వేల ఆవాసాలకు స్వచ్ఛమైన నీరు
- మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి

అక్రమంగా బెల్టుషాపులు నిర్వహిస్తే

చట్టరీత్యా కేసులు



- నాటు సారా తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు
- 25 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- తండావాసులకు అవగాహన
- బావుసాయిపేటలో బెల్టుషాప్ పై దాడి, మద్యం స్వాధీనం
- ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్

8 లో

భగీరథ పనుల పరిశీలన



ఈశ్వర్,ఆర్‌టిసి చెర్మైన్ సోమరపు సత్యనారయణ,రాష్ట్ర సాంస్కృతిక సారధి రసమయి బాలకిషన్,శాసనసభ్యులు గంగుల కమలాకర్,దాసరి మనోహర్ రెడ్డి,పుట్ట మధు,కె.విద్యాసాగర్‌రావు,ముఖ్యమంత్రి కార్యలయం కార్యదర్శి స్మితా సబర్వాల్,కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ ప్రావీణ్య,జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్,సిద్దిపేట, జగిత్యాల కలెక్టర్లు వెంకట్రామిరేడ్డి,డాక్టర్ ఎ.శరత్, మిషన్ భగీరథ ఇ.ఎన్.సి.సురేందర్ సి.ఇ జగన్మోహన్ రెడ్డి ఎస్.ఇ అమరేంద్ర తదితరులు పాల్గోన్నారు.

కరీంనగర్ బ్యూరో,మనం న్యూస్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా జనవరి 30లోగా త్రాగునీరు అందిస్తామని మిషన్ భగీరథ వైస్ చెర్మైన్ వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.శనివారం సాయంత్రం ఆయన రాష్ట్ర రోడ్లు,భవనముల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు,రాష్ట్ర సాంస్కృతిక సారధి రసమయి బాలకిషన్,ముఖ్యమంత్రి కార్యలయ కార్యదర్శి స్మిత సబర్వాల్ మిషన్ భగీరథ ఇంజనీర్లలతో కలిసి ఎల్ఎండి క్రింద నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ కలెక్షన్ వెల్‌ను పరిశీలించారు.అనంతరం తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండి కాలనీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మిషన్ భగీరథ పనుల ప్రగతి పై సంబంధిత ఇంజనీర్లతో సమిక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎవరు ఊహించని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మిషన్ భగీరధ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారని అన్నారు.రాష్ట్రంలో 21 వేల కోట్ల ఖర్చుతో 24 వేల అవాసాలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించుటకు ఈపథకాన్ని చేపట్టామని త్వరలో నారు అందించబొతున్నామని అన్నారు.కరీంనగర్ ఎల్ఎండి నుండి హ్యాబిటేషన్లకు నీరు అందిస్తున్నమని తెలిపారు. హుజురాబాద్ నియోజక వర్గంలో 133 హ్యాబిటేషన్లకు త్రాగునీరు అందించుటకు జనవరి 25న ట్రాయల్ రన్ కూడా నిర్వహించామని తెలిపారు.పెద్దపల్లి నియోజక వర్గంలోని 108 గ్రామాలకు త్రాగునీరు అందించుటకు 8కిమి పైప్‌లైన్ మిగిలిఉన్నదని దానిని యుద్దప్రాతి పదికన పూర్తి చేసి,మంథని,చొప్పదండి లో కూడా జనవరి 25న ట్రాయల్ రన్ నిర్వహించాలని అదేశించారు. రామగుండం నియోజక వర్గంలో 50 హ్యాబిటేషన్లకు నీరు అందించుటకు జనవరి20న ట్రాయల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాలకు మిషన్ భగీరథ నీరు చేరిన తరువాత ఇంట్రావిలేజ్ పనులను పూర్తి చేయాలని అదేశించారు.కొత్త పైపులైన్ల నిర్మాణం ఓ.హెచ్.ఎస్.ఆర్‌లు రేట్ల ప్రకారం మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కొత్త జిల్లాలలో కొత్తగా మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూమి కొత్త చట్టం ప్రకారం భూసేకరణ చేయ్యాలని కలెక్టర్లను సూచించారు.ఈకార్యక్రమంలో ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్,ప్రభుత్వ ఛీఫ్ విప్ కొప్పుల







ప్రజా వ్యతిరేఖ విధానాలపై పోరాటం చేస్తాం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

వేములవాడ, జనవరి 6, మనం న్యూస్ః రాజన్నను దర్శించుకున్న అనంతరం వేములవాడ పట్టణంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరైన కె లక్ష్మణ్ మాట్లాడుతూ 2018 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై పోరుబాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా దళిత మోర్చాక ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్రం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఆసరాగా తీసుకొని ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ప్రతీ కార్యకర్త బీజేపీకి ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి రాము, రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, జనరల్ సెక్రటరీ గడ్డం నాగరాజు, బీజేపీ నాయకులు కుమ్మరి శంకర్, పెంట నరేష్, సంటి అంజిబాబు, సంటి మహేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాజన్న సేవలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారిని శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. ఆలయంలో నిర్వహిస్తున్న త్యాగరాజు ఆరాధనోత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామృష్ణ, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆది శ్రీనివాస్, జంగం రాజేందర్, కూరగాయల శ్రీశైలం, ఆడెపు రవీందర్, పలువురు భాజాపా నాయకులు పాల్గొన్నారు.

కొండగట్టు ఆలయ అభివృద్ధికి చర్యలు

జగిత్యాల టౌన్, జనవరి 06(మనం న్యూస్): సుప్రసిద్ధ కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయాన్ని అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో కొండగట్టు ఆలయ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం సమీపంలోని 333 ఎకరాల ప్రభుత్వ భూమిని దేవస్థానానికి అప్పగించే చర్యలు చేపట్టాలన్నారు. దేవస్థానంలో 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌ను మిషన్ భగీరథ పథకం క్రింద ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.కొండగట్టులోని చెరువు మిషన్ కాకతీయ పథకం క్రింద చేపట్టి అభివృద్ధి పర్చాలన్నారు.అధికారులు పనులు వేగవంతం చేయాలన్నారు.సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఈసమావేశంలో జెసీ రాజేశం, జిల్లా రెవెన్యూ అధికారి శ్యాం ప్రకాశ్, కొండగట్టు ఈఓ అమరేందర్, జెఎన్‌టీయూ ప్రిన్సిపల్ రమణ తదితరులు పాల్గొన్నారు.

మారనున్న రాజకీయ ముఖచిత్రం

(మొదటిపేజీ తరువాయి)

మారనున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సంచలనం రేకెత్తించే రీతిలో సదరు నేత బరిలోకి దిగుతున్నట్లు తెలిసింది. లక్షెట్టిపేట సెగ్మెంట్ పరిధిలో అనూహ్యంగా చోటు చేసుకుంటున్న ఈ రాజకీయ పరిణామాలపై ‘మనం’ విశ్లేషణాత్మక కథనం.

మంచిర్యాలకు చెందిన నడిపెల్లి దివాకర్‌రావు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా పేరుండేది. వైఎస్ రాజశేఖర్ అనుచరుడిగా ఆయన కొనసాగారు. 1999, 2004లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆయన వరుసగా రెండుసార్లు గెలిచారు. 1999లో 76 వేల 581 ఓట్లు సాధించి ప్రత్యర్ధి అభ్యర్ధి అయిన గోనే హన్మంతరావుపై గెలిచారు. అదేవిధంగా 2004లో జరిగిన ఎన్నికల్లో స్వల్ప మెజార్టీలోనే దివాకర్‌రావు గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన గోనే హన్మంతరావుపై కేవలం 166 ఓట్ల వ్యత్యాసంతో ఎమ్మెల్యే పదవి దక్కించుకున్నారు. కాగా అనంతరం ఈసెగ్మెంట్‌లో టీఆర్ఎస్ పాగా వేసింది. 2009 నాటి ఎన్నికల్లో మాత్రం గడ్డం అరవిందరెడ్డి టీఆర్ఎస్ నుండి బరిలో నిలిచి విజయం సాధించారు. 44 వేల 513 ఓట్లతో దివాకర్‌రావు రెండో స్థానంలో నిలవాల్సి వచ్చింది. అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో నడిపెల్లికి రాజకీయ సన్యాసం తప్పలేదు. టీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం అరవిందరెడ్డి 96 వేల 311 ఓట్లతో విజయం సాధించగా తెలుగుదేశం పార్టీ నుంబి పోటీ చేసిన హన్మంతరావు కేవలం 17 వేల 264 ఓట్లు మాత్రమే దక్కించుకున్నారు. అప్పటి నుండి ఈసెగ్మెంట్‌లో టీఆర్ఎస్ ప్రభంజనం వీస్తుండడంతో దివాకర్‌రావు తన రాజకీయ అస్తిత్వానికి ప్రమాదమేర్పడింది.

అనివార్యంగా పార్టీ మార్పు...

తన రాజకీయ భవిష్యత్తు ‘కుడితిలో పడిన ఎలుక’ చందంగా మారింది. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర సమితి గూటిలోకి చేరిపోయారు. కేసీఆర్ ఆశీస్సులతో ఈ స్థానం నుండి టిక్కెట్టు పొందారు. టీఆర్ఎస్ ఉద్యమం, రాష్ట్రం ఆవిర్భవించిన నేపథ్యంలో ఈ గాలిలో దివాకర్‌రావు ఇక్కడ విజయకేతనం ఎగరేశారు. కాగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఆయన పని తీరు విమర్శలకు దారితీస్తోంది. అభివృద్ధి పనుల మంజూరులో నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఆయనపై ఉన్నాయి. భారీ స్థాయిలో భూముల కబ్జాలు ఆయన మెడకు చుట్టుకున్నాయి. ఆయన అండదండలతో పార్టీలోని కొందరు నాయకులు, రియల్ ఎస్టేట్ రంగంలోఉన్న బడాబాబులు ప్రభుత్వ భూములకే ఎసరు పెడుతూ వచ్చారు. ఎక్కడ భూమి దాన్ని హాంఫట్ చేయడమే సదరు టీం పనిగా పెట్టుకుంది. చివరికి చనిపోయిన తన తండ్రి పేరిట 45 ఎకరాల ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ అయి ఉండడం చాలా దుమారం రేపింది. ఈ వివాదం కాస్తా సీఎం పేషీకి సైతం వెళ్లింది. లెక్కలేనన్ని భూములు ఆక్రమణకు గురవుతున్న తరుణంలో ప్రభుత్వం అప్రతిష్ట పాలవుతున్నదని గ్రహించిన పార్టీ అధినేత దివాకర్ రావును తప్పించాలన్న తుది నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. బంగారు తెలంగాణ దిశగా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో భూ దందాలు, కబ్జాలు చేస్తున్న వారికి రాజకీయ అండదండలు ఇవ్వడాన్ని అధినేత జీర్ణించుకోలేక పోతున్నారని తెలిసింది. అన్ని కోణాల్లో ఆలోచన, సమీక్ష జరిపాకే ఆయన్నీ పక్కకు పెట్టాలన్న తుది నిర్ణయాన్ని తీసుకున్నారని పార్టీ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

బరిలో పొరుగు జిల్లా నేత..!

లక్షెట్టిపేట అసెంబ్లీ నియోజక వర్గం పొరుగు జిల్లాకు చెందిన ఓ నేత కన్నేసినట్లు సమాచారం. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఆ నేత తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి పార్టీలోనే కొనసాగుతున్నారు. పార్టీ అధినేతకు అత్యంత సన్నిహితుల్లో సదరు నేత ఒకరు. మంచి పేరు కూడా ఉండడంతో ఆయన్ని బరిలో నిలపడానికి కేసీఆర్ కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలిసింది. ఆ నేత సైతం ‘మీరు ఏమని ఆదేశించినా దాన్ని శిరసా పాటిస్తా’ అన్న విధేయతను చాటుకున్నట్లు అనుకుంటున్నారు. ఓ వైపు పాలన బాధ్యతలు సమర్ధవంతంగా సాగిస్తూనే మరోవైపు వచ్చే సార్వత్రిక ఎన్నికలపై కేసీఆర్ ప్రధానంగా దృష్టి సారించారు. పార్టీ పరంగా కాకుండా ఇంటెలిజెన్స్, విజిలెన్స్ వర్గాల చేత ప్రత్యేకంగా సమాచారాన్ని తెప్పించుకుంటున్నారు. సాక్షాత్తూ ఆయన కార్యాలయంలోని ఓఎస్‌డీ స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది సైతం స్వతహాగా వివిధ నియోజక వర్గాల్లో రహస్య పర్యటనలు చేస్తున్నారు. ఇటీవల సింగరేణి కాలరీస్‌లో జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సందర్భంగా కేసీఆర్ మార్కు’ ప్రస్ఫుటించింది. వివిధ కోణాల్లో సర్వేలు జరిపి, నేతల్ని ప్రచార బరిలో నిలిపి పార్టీ అనుబంధ టీబీజీకేఎస్‌ను గెలిపించుకోవడంలో అధినేత విజయం సాధించారు. ఇదే తారక మంత్రాన్ని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పారించేందుకు కేసీఆర్ సన్నాహాలు మొదలెట్టారు. ‘మరో యేడాదిన్నర సమయం ఉందిగా. అప్పటి వరకు చూద్దాం. చేద్దాం.. ’ అనే ధీమాలో ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ అధినేత మాత్రం తనదైన శైలిలో రాజకీయ వ్యూహాలు, కసరత్తులు ప్రారంభించారు. రాజకీయ అమ్ములపొదిలో ఎన్నికల సందర్భంగా ఎక్కుపెట్టే అస్త్రాలను భద్రపరిచే పనిలో ఉన్నారు. ఏదేమైన ఈసారి ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలుపు ఎంత ఖాయమో లక్షెట్టిపేట సెగ్మెంట్ పరిధిలో బరిలో నిలిచే వ్యక్తుల మార్పులు తప్పవన్న చర్చ ఇప్పటికే పార్టీలోని సీనియర్ నేతల్లో మొదలైంది. కొత్త నేత సైతం వివిధ కోణాల్లో ప్రచారం చేయడానికి, అధినేత ఆశీస్సుల కోసం ఆసక్తితో ఎదురు చూస్తున్నట్లు సమాచారం.

సర్వే నంబర్ 345లో ఇండ్ల స్థలాలకు మద్దతుఇవ్వాలని వినతి

మంచిర్యాల, జనవరి 6,(మనం న్యూస్) ః మంచిర్యాల జిల్లా కేంద్రంలో సర్వే నంబర్ 345లో గల ప్రభుత్వ భూమిలో ఇండ్లులేని నిరుపేదలు గుడిసెలు వెసుకోని ఉంటున్నారని, వీరికి అన్ని పార్టీల మద్దతూ కావాలని కోరుతూ శనివారం మాజీ ఎమ్మెల్సీ సతిమణి కొక్కిరాల సురేఖకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు జాడి దేవరాజ్, ఫార్వడ్‌బ్లాక్ పార్టీ జిల్లా కార్యదర్శి బత్తుల మధులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అటు పిమ్మట ప్రభుత్వం మారినందున ఆ పట్టాలకు చట్టబద్దత కరువైందన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కల్పించడంలో తమకు మద్దతూ పలకాలన్నారు. గతంలో 7,500 పట్టాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 345 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమిలో వేసిన గుడిసలకు ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు చొరవ తీసుకొని పేద ప్రజలకు అండగా నిలవాలని వినతి పత్రంలో కోరారు. దీనికి స్పందిన మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, ఆయన సతిమణి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ఇండ్ల స్థలాల పట్టాలకు తమ వంతు మద్దతు ఉంటుందని పేర్కోన్నారు. అవసరం అయితే కోర్టు నుండి చట్టబద్ధత కల్పించే విధంగా తమ వంతు చర్యలు తీసుకుంటామని పేర్కోన్నారు. తాము అధికారంలోకి వస్తే ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఇట్టి విషయంలో తూచాతప్పకుండా అమలు జరిగే విధంగా



మద్దతుపలకాలని విన్నవించుకుంటున్న నిరుపేదలు

చర్యలు తీసుకుంటామని పేర్కోన్నారు. ఇండ్లు వేసిన నిరుపేదలు ఆందోళన చెందాకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కమాలాకర్‌రావు, మాజీ కౌన్సిలర్లు బుద్దార్తి రాంచెందర్, దాసరి లచ్చన్న, గాండ్ల సత్తమ్మ, కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షురాలు పడాల మాధవి, హేమలత, నాయకులు మోహన్‌రెడ్డి, పల్లవి, పట్టణ ఎస్సీసెల్ నాయకులు ఆవునూరి రవి, సతీష్ లతో పాటు పలువురు పాల్గోన్నారు.

కృష్ణ మాదిగను విడుదల చేయాలని తహాషసీల్దార్‌కు వినతి

జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల రాజేందర్

కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్ః ఎంఆర్‌పిఎస్ వ్యవసాయ స్థాపకుడు మందకృష్ణ మాదిగను వేంటనే చంచల్‌గూఢ జైలు నుండి వేంటనే బేషరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకులు శనివారం తహాశీల్దార్ రాంమోహన్‌కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 24సంవత్సరాల నుండి శాంతియుతంగా ఎంఆర్‌పిఎస్ వర్గీకరణ కోసం నిరంతర కృషి చేస్తున్న నాయకున్ని అరెస్ట్ చేయడం అప్రజస్వామీకమాన్నారు.వేంటనే అక్రమంగా పేట్టిన కేసులను ఎత్తివేచి వేంటనే జైలునుండి విడుదల చేయాలని,మందకృష్ణకు ఎహని జరిగిన అది ప్రభుత్వ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల రాజేందర్,విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు చల్లా రాయమల్లు,నాయకులు ఈర్లశ్రీనివాస్,మంథని రామస్వామి తదితరులు పాల్గోన్నారు.



సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

సేద్య విభాగపు శాస్త్రవేత్త నరేష్

కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్ః సేంద్రియ ఎరువులు వాడడం వలన రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని సేద్య విభాగపు శాస్త్రవేత్త నరేష్ సూచించారు.శనివారం మండలంలోని పేగడపల్లిలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో మాట్లాడారు.గ్రామంలో 25మంది రైతులను గుర్తించి వరుసగా 3సంవత్సరాలుగా సేంద్రియ ఎరువులు వాడాలని,దాని వలన లాభలను రైతులకు తెలిపారు.సికేవివై పరంపరాగతో కృషి వికాస్ యోజన ఆధ్వర్యంలో సుస్థిత వ్యవసాయం సేంద్రియ వ్యవసాయం,వరిలో సాగు విధానం,రైతులు రసాయన ఎరువులు పురుగు మందులు వాడడం భూములు తినడంపై అవగాహన కల్పించారు.కాంపోస్టు ఎరువుల వాడకం పేంచి,పంట మార్పిడి విధానాలను అవలంభిచినట్లయితే పంట దిగుమతి నాణ్యతగా వస్తుందని సూచించారు.రైతులకు సేంద్రియ పరికరాలను పంపీణీ చేశారు.ఈకార్యక్రమంలో ఏడిఏ జాకీర్ అలీ,ఎంపీపీ గొపాగాని సారయ్య గౌడ్,జెడ్పిటిసి లంక సదయ్య,సర్పంచ్ గొడుగు లక్ష్మిరాజ కొంరయ్య,ఎంపీటిసీ




చలిగంటి లలిత రాంచంద్రం ఉపసర్పంచ్,జంగ తిరుపతి రెడ్డి,ఎఒ కమాలాకర్,వ్యవసాయ విస్తనాధికారులు,రైతులు,గ్రామస్తులు పాల్గోన్నారు.

బ్యాంకు ఖాతాదారులు అపరిచిత కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

–సీఐ డి రఘుచందర్

బోయినపల్లి, జనవరి 6, మనంః బోయినపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున బ్యాంకు ఖాతాదారులకు ఎస్ఐ రఘుచందర్ అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు ఎవరైన బ్యాంకు సిబ్బం ది మంటూ ఖాతావివరాలను అడిగితే అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ ఖాతాకు సంబంధించిన ఎలాంటి వివరాలను తెలపవద్దన్నారు. అపరిచిత కాల్స్ వస్తే సంబంధిత బ్యాంకులో గాని, పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయాలన్నారు. గత ంలో బోయినపల్లి మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన రాఘవ రెడ్డి ఖాతా నుండి రూ. 50 వేలు, జగ్గారావుపల్లి గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి ఖాతా నుండి రూ. 50 వేలు, ర్యాగం శేఖర్ ఖాతా రూ.53 వేల 990 అప హరణకు గురైనట్లు పిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎస్ఐ ఎంవి సురేందర్‌రెడ్డి, ఏఎస్ఐ ఎస్ రవీందర్, హెచ్‌సి హెడ్‌కాని స్టెబుల్ ఆర్ కృష్ణ కుమార్, కానిస్టెబుల్లు, ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య బృందం

కోనరావుపేట, జనవరి 6 (మనం న్యూస్) ః మండలంలోని వట్టిమల్ల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపాడు. ఇక్కడ ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వస్తియలో భాగంగా జిల్లా వైద్య బృందం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డీ.సీ రావు, ప్రమోద, ఫార్మసిస్ట్ అర్చన, ఏఎన్ఎం అనురాధ, ఉపాధ్యాయులు మాధవి, సలాఉద్దీన్, ఈగ శ్రీనివాస్, గంగాధర్‌లు ఉన్నారు.

బోయినపల్లి ఆటోయూనియన్ అధ్యక్షుడిగా ఎడపల్లి రాజు

బోయినపల్లి, జనవరి 6, మనం న్యూస్ః బోయినపల్లి ఆటోయూనియన్ అధ్యక్షుడిగా ఎడపల్లి రాజును ఎన్నుకోవడం జరిగింది. ఉప అధ్యక్షులుగా పులి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా పొత్తూరి రజనీకాంత్, కోశాధి కారిగా ఎడపల్లి శ్రీరాములు ఎన్ని కైయ్యారు. తన ఎన్నికకు సహక రించిన ఆటోయూనియన్ మిత్రు లకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.



అధ్యక్షుడు ఎడపల్లి రాజు

జేఏసీ కో కన్వీనర్‌గా శ్రీకాంత్

కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్ః శ్రీరాంపూర్ మండలం టిజెఎసి కో కన్వీనర్‌గా జావుర్‌ఖాన్ పేట గ్రామానికి చెందిన మేకల శ్రీకాంత్‌ను నియమించినట్లు పెద్దపల్లి జిల్లా టి.జె.ఎ.సి చెర్మైన్ డొంకెన రవి తెలిపారు.ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు జెఎసి బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తమ నియమకానికి సహకరించిన రాష్ట్ర జేఎసి చెర్మైన్ కోదండరాం,జిల్లా జేఎసి చెర్మైన్ డోంకేన రవిలకు కృతజ్ఞాతలు తెలిపారు.



ఆటోడ్రైవర్లకు ఉచిత ఇన్సూరెన్స్

గన్నేరువరం జనవరి06 మనం న్యూస్: తెలంగాణ ఆటోయూనియన్ తరపున ఆటో కార్మికులందరికి ఉచిత ఇన్సూరెన్స్ అందజేస్తామని రాష్ట్ర ఆటోయూనియన్ కార్యదర్శి బుర్ర కోటేశ్ గౌడ్ మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో తెలియ జేశా రు.ఈ సంద ర్భంగా మాట్లా డుతూ రెక్కాడితేగాని డొక్కా డని ఆటో కార్మికులు నిత్యం రోడ్డు ప్రమాదాల బారినపడుతున్నారని వారికి ఏమైనా జరిగితే వారి కుటుంబం వీధినపడుతుందని అందుకని ఆటోకార్మికులందరికి ఉచిత ఇన్సూరెన్స్ అందజేస్తున్నామని ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోగలరని అన్నారు.



ఇన్సూరెన్స్‌కు కావలసిన ధృవీకరణపత్రాలతో (బుర్ర కోటేశ్ గౌడ్–9505710091) సంప్రదించవలసిందిగా కోరారు.

భూ ప్రక్షాళనలో జగిత్యాల జిల్లా టాప్

- కలెక్టర్ డా॥ ఎ. శరత్


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

జగిత్యాల టౌన్, జనవరి 06(మనం న్యూస్)ః జిల్లాలో గ్రామ రెవెన్యూ సహాయకుల నుండి తహసీల్దార్‌ల వరకున్న రెవెన్యూ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన భూప్రక్షాలన కార్యక్రమాన్ని రాత్రింబవల్లు శ్రమించి వృత్తిపట్ల దీక్షా దక్షతలు చాటుకున్నారని జిల్లా కలెక్టర్ డా॥ ఎ. శరత్ అన్నారు.శనివారం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోషియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆద్వర్యంలో రాష్ట్ర సంఘం 2018 డైరీని ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రెసా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మటం శివశంకర్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటింస్తూ, జిల్లాలో సంఘం భాద్యులను ఎప్పటికప్పుడు వెన్ను తట్టి ఉద్యోగులను ప్రోత్సహించడం ఉద్యోగ సంఘాల బలోపేతానికి నిదర్శనమన్నారు. రెవెన్యూ ఉద్యోగుల సేవలను గుర్తించి వారికి ఒక నెల వేతనాన్ని ప్రోత్సహకరంగా అందించాలని వారిని ఉద్యోగ సంఘాల నాయకులు కోరారన్నారు.ఈకార్యక్రమంలో శివశంకర్, హరి అశోక్‌కుమార్, యండి వకీల్, సిహెచ్ కృష్ణ, సుమన్, షాదాబ్, హకీమ్, తిరుమల్‌రావు, కిరణ్ కుమార్, సత్యనారయణ, సబ్బరమేష్, గంగాధర్, ముజాహిద్ ఖాన్, బోగ శశిధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం సరికాదు


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు.

భీర్‌పూర్, జనవరి 06(మనం న్యూస్)ః జగిత్యాల శాసనసభ్యులు, సీఎల్పి ఉపనేత తాటిపర్తి జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం సరికాదని ఉమ్మడి సారంగాపూర్ మండల జడ్పీటీసీ సభ్యురాలు భుక్య సరళ అన్నారు. శనివారం భీర్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెరాస నాయకులు జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ నిభందనల ప్రకారమే ఎర్రచెరువును డీపీ ద్వారా నింపాలని ఆయన డిమాండ్ చేసినట్లు తెలిపారు. కాని తెరాస ప్రభుత్వం మాత్రం చెక్ డ్యాం నిర్మించి ఎర్ర చెరువును నింపాలనడాన్ని జీవన్‌రెడ్డి తప్పు బట్టారన్నారు. ఇందుకోసం అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను చదువుకోవాలని తెరాస నాయకులకు సూచించారు. అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఎర్రచెరువును డీపీ ద్వారానే నింపాలని ఉందన్నారు. నిజా నిజాలు తెలుసుకోకుండా జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో కోండ్ర రాంచందర్‌రెడ్డి, గుడిసె జితెందర్‌యాదవ్, మసర్తి రమేష్, బైరవేణి ఆంజనేయులు, బదినపల్లి శంకర్, మామిడిపల్లి ధనుంజయ్, న్యారవేణి మల్లేశ్, చీర్నేని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐసిఇయు ఆధ్వర్యంలో నేటి నుండి శిక్షణా తరగతులు

మెట్‌పల్లి, జనవరి 06, మనం న్యూస్: ఇన్సూరెన్సు కార్పోరెషన్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ రజతోత్సవ వేడుకల్లో భాగంగా మెట్‌పల్లి బ్రాంచ్ యూనిట్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి, జగిత్యాల యూనిట్ సభ్యులందరికీ ఆదివారం శిక్షణా తరగతులను మెట్‌పల్లి ఎల్ఐసి కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఐసిఇయు అధ్యక్షులు పురుషోత్తం అన్నారు. ఈ శిక్షణా తరగతుల నిర్వాహణ కోసం శనివారం ఐసిఇయు సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందులో సౌత్ సెంట్రల్ జోన్ అధ్యక్షులు కె వేణుగోపాల్ రావు, కరీంనగర్ డివిజన్‌అధ్యక్షులు వి రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఎ రామ్‌మోహన్‌రావు, సంయుక్త కార్యదర్శులు వి రమణ, రాజేశం లతో పాటు పలువురు ముఖ్య నాయకులు శిక్షణ ఇస్తారన్నారు. ఈ శిక్షణా తరగతులకు సభ్యులందరూ సకాలంలో హజరై దేశంలో ఇన్సూరెన్సు రంగంలో ఉన్న మెళుకువలన తెలుసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఐసిఇయు ప్రధాన కార్యదర్శి వి శివరాం, ఉపాధ్యక్షులు విలియమ్స్, సంయుక్త కార్యదర్శులు కె రత్నాకర్, డి గంగాధర్, కోశాధికారి ఎ జగన్, నాయకులు ఎండీ అక్బర్, టి శ్రీనివాస్, రవీంధర్, బాబుమియా, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐసిఇయు అధ్యక్షులు పురుషోత్తం

విద్యార్థులకు స్వీట్లు,పండ్లు పంపిణీ

జమ్మికుంట -మనంన్యూస్ (జనవరి 6)ః ఈటలజనసేన ఆవిర్భావ వేడుకలను స్థానిక శ్రీసత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో ఈటెల జనసేన.టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు,పండ్లు విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈటెలజనసే ఆవిర్భావ వేడుకలను విద్యార్థుల మధ్యలో జరుపుకోవడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈటెల జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి కోడం రాజు, నియోజకవర్గ అధ్యక్షులు కొత్తకొండ వెంకటేష్, టిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జువ్వాజి కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి కొమ్ముఅశోక్, అఖిల్,చిరంజీవి తదితరులు ఉన్నారు.

జ్ఞానోదయ కళాశాల స్వచ్ఛ భారత్


చెత్తను తొలగిస్తున్న దృశ్యం

మెట్‌పల్లి టౌన్, జనవరి 06, మనం న్యూస్: పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కళాశాల ఆవరణలోని చెత్త చెదారాలను తొలగించి శుభ్రపరిచారు. ఇందులో మున్సిపల్ కమీషనర్ అయాజ్ పాల్గొని చెత్త చెదరాన్ని తొలగించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్‌లో పాల్గొని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్ఞానోదయ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ వెంకటరమణ, రాజు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టిబిసి జెఏసి ఆధ్వర్యంలో సన్మానం


సురేశ్‌ను సన్మానిస్తున్న క్రిష్ణమూర్తి, ఎండీ జావీద్

మెట్‌పల్లి టౌన్, జనవరి 06, మనం న్యూస్: పట్టణంలోని రజక సంఘ భవనంలో టిబిసి జెఏసి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే నేషనల్ ఆవార్డు గ్రహీత క ల్లూరి సురేష్‌ను శాలువాలతో ఘనంగా సన్మాణించారు. ఈ సందర్భంగా టిబిసి జెఏసి ఉపాధ్యక్షుడు మిట్టపల్లి క్రిష్ణమూర్తి మాట్లాడుతూ బిసిల బలోపేతానికి టిబిసి జెఏసి పని చేస్తుందన్నారు. బిసీ వర్గానికి చెందిన సురేశ్ నేషనల్ అవార్డు పోందడం సంతోషదాయకమన్నారు. బిసీలకు టిబిసి జెఏసి తరుపున వెన్నుదన్నుగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నియోజకవర్గ కన్వీనర్ ఎండీ జావీద్ పటేల్, నాయకులు వేములవాడ లక్ష్మిరాజం, కల్లూరి సాయబు, వన్నెల శశి తదితరులు పాల్గొన్నారు.

ట్రీ గార్డుల బహూకరణ



ట్రీ గార్డులను డొనేట్ చేసిన వివేకనంద యూత్ సభ్యులు

మెట్‌పల్లి, జనవరి 06, మనం న్యూస్: అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం మండలంలోని రామలచ్చక్కపేట, జగ్గాసాగర్ గ్రామాల్లో నాటిన మొక్కలను పరిశీలించినట్లు ఎంపిడిఓ వెంకటేశ్ జాదవ్ తెలిపారు. ఈ మొక్కలను మేకలు, పశువులు తింటు ఉండడాన్ని గమనించిన వివేకనంద యూత్ సభ్యులు 50 ట్రీ గార్డులను డొనేట్ చేయగా వాటిని మొక్కలకు రక్షణగా ఉంచినట్లు ఆయన తెలిపారు. ట్రీగార్డులు డొనేట్ చేసిన వివేకనంద యూత్, ముక్కెర సంజీవ్, పాలేపు రాజగంగారాం, పొత్కూరి శోభన్‌రెడ్డిలను ఎంపిడిఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు గుగ్లావత్ అమ్మి, ఎంపిటిసీ జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2 ఏళ్లుగా నరకయాతన పడుతున్న మాతృమూర్తి

దాతలు ఆదుకోండంటూ తల్లిదండ్రుల వేడుకోలు

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 6, (మనం న్యూస్) : మంచిర్యాల జిల్లా కేంద్రంలో 12వ వార్డుకు చెందిన కొయాకర్ రితిష్ 7 సంవత్సరాల బాలుడు. గత 2 సంవత్సరాల క్రితం ఒక స్కూల్‌బస్సు బాలుడి నడుం మీద నుండి వెళ్లిందని, దీంతో బాలుడి నడుం పూర్తిగా విరిగిపోయింది. బాలుడి తల్లిదండ్రులు నిరుపేదలైనందున శస్త్రచికిత్సలకు డబ్బులు లేక రెండు సంవత్సరాలుగా నరకయాతన పడుచున్నారు. కనీసం ప్రమాదానికి కారణం అయినటువంటి బస్సుపై, పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయకపోవడం చూస్తే వారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. బాలుడి తల్లి మౌనిక, తండ్రి కొయాకర్ శేఖర్ కూలి పనిచేసి జీవనం సాగించే వారు. కూలీ పనిచేయకుంటే రోజు గడిచే పరిస్థితి లేదు. వారికి ఒక్కగాను ఒక్కకుమారుడు రితిష్‌కు ఇలా జరగడంతో వారు అతని పరిస్థితిని చూసి కన్నీరు మున్నీరు అవుతున్నారు. కనీసం సీఎం రిలీఫ్‌ఫండ్ సైతం ఇంత వరకు మంజూరు కాలేదు. తెల్లరేషన్‌కార్డు కలిగి ఉండిన ఇంత వరకు నాయకుల కరుణ కలుగలేదు. బా లుడి నడుం పోవడ ంతో మూత్రనాళం దెబ్బ తిన్నది. నిరంతరం జీవితకాలం యూరిన్ బ్యాగ్‌తో నరకయాతన పడాల్సివస్తుంది. ఇట్టి విషయంలో జిల్లా అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బాలుడి తల్లిదండ్రులు మొర పెట్టుకుంటున్నా రు. ఇప్పటికైనా దాతలు ముందు కువచ్చి బాలుడి శస్త్రచికిత్స నిమిత్తం సహాయ, సహకారాలు అందించాల్సిందిగా కోరారు. సంప్రదించాల్సిన సెల్ నంబర్ : 9652467450లో సంప్రదించాలని కోరారు.



నడుం విరిగిన బాలుడి దృశ్యం

సామాజిక సేవలో పోలీసుల పాత్ర కీలకం



కాలనీలో ఎసిపి గౌస్‌బాబా

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 6, (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలో జన్మభూమినగర్‌లో శనివారం మంచిర్యాల ఎసిపి గౌస్‌బాబా వార్డు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 6 గంటల నుండి కాలనీలో పర్యటించించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో ట్రాఫిక్ సమస్య బాగా ఉందని, కొంత మంది భూకబ్జాదారులు కబ్జాలకు పాల్పడుతున్నారని పేర్కోన్నారు. వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు స్పందించిన ఎసిపి గౌస్‌బాబా ట్రాఫిక్ సమస్యపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విధంగా కాలనీలో వస్తున్నా తగాదాలపై వెంటనే స్పందించనున్నట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాల్సింగా కోరారు. అనంతరం శిశు సంక్షేమ శాఖ కో-ఆర్డినేటర్ అత్తి సరోజ, కాలనీ వాసులు కలిసి ఎసిపి గౌస్‌బాబా, షీటీం ఎస్సై సుమన లను శాలువాలు కప్పి సన్మానించారు.

చెరువలో పడి వృద్ధుడు మృతి



మృతిచెందిన బాపు దృశ్యం

భీమారం, జనవరి 6, (మనం న్యూస్) : భీమారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో గల చెరువులో అనుకోకుండా కాలు జారిపడి గొల్లపెల్లి బాపు (52) అనే వ్యక్తి మృత్యువాత పడ్డాడు. గ్రామస్తుల కథనం ప్రకారం 4వ తేదిన ఉదయం ఆరుబయటకు వెళ్లిన బాపు ఇంటికి తిరిగి రాలేదు. రోజు కూలీ పనికి వెళ్ళేబాపు పనికి వెళ్లాడను కున్నారు. కానీ ఇలా రెండు రోజులుగా బాపు ఇంటికి రాకపోయే సరికి బాపు భార్య మధునక్కకి అనుమానం వచ్చి బందువులకు, చుట్టు ప్రక్కల వాళ్లతో కలిసి వేతకగా శనివారం ఉదయం చెరువులో శవగా కనిపించాడు. మృతుడుకి ఒక కొడుకు, గత సంవత్సరం తాను కూడా చనిపోయాడు. తనని ఒంటరి చేసి కొడుకు, భర్త వెళ్ళిపోయారని మధునక్క విలపించసాగింది. సమాచారం అందుకున్న భీమారం ఎస్సై పడి రాజిరెడ్డి చెరువులో నుండి శవాన్ని బయటకు తీసి, కేసు నమోదుచేసుకోని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మున్నూర్ కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పాదం శ్రీనివాస్



నియాకపు పత్రం అందజేస్తున్న దృశ్యం

లక్షెట్టిపేట, జనవరి 6, (మనం న్యూస్) : లక్షెట్టిపేట మండల మోదెల గ్రామానికి చెందిన పాదం శ్రీనివాస్‌ను మున్నూర్‌కాపు సంఘం రాష్ట్ర కార్య దర్శిగా నియమించారు. ఈ మేరకు రాష్ట్రశాఖ అ. ద్యక్షులు కొండ దేవయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. శ్రీనివాస్ ప్రస్తుతం మున్నూర్‌కాపు సంఘం మండల అధ్యక్షునిగా, మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద భాద్యతను అప్పగించినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

భీమారం రైతు టీజేఏసీ గ్రామ కమిటి ఎన్నిక



నియామకపు పత్రాలు అందజేస్తున్న దృశ్యం

భీమారం, జనవరి 6, (మనం న్యూస్) : భీమారం మండల కేంద్రంలో జిల్లా రైతు ఎసిపి చైర్మన్ కొమ్ము అశోక్ యాదవ్, మండల ఎసిపి చైర్మన్ కట్కూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో భీమారం గ్రామ కమిటి ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా బానోత్ మధుకర్, ఉపాధ్యక్షడిగా పెండాల్య మధుకర్, ప్రధాన కార్యదర్శిగా సుంకరి నారాయణ, కార్యదర్శిగా పొతాం సమ్మన్న, గౌరవ అధ్యక్షుడిగా ఎడ్ల నారాయణ, సలహాదారుగా పోటు మురళీధర్‌రెడ్డి, కోశాధికారిగా అనపర్తి మధుకర్‌లను ఎన్నుకున్నారు. జిల్లా రైతు జెఎసి చైర్మన్ అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం దొమపోటు కారణంగా వరి పండించే రైతులు తీవ్రంగా నష్టం వట్టిల్లిందని, అలాగే పత్తి పంటలో ఎర్ర గులాబీ తెగుల వల్ల నష్టపోయారని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం గిట్టుబాటు ధరని అందిస్తూ సబ్సిడిపై విత్తనాలని, ఎరువులని అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కోట శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి అవిడపు సురేష్, యూత్ చైర్మన్ నాగభూషణం లతో పాటు, రైతులు పాల్గొన్నారు.

'మనం' దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

బోయినపల్లి, జనవరి 6, మనం న్యూస్ః బోయినపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మనం తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోయినపల్లి ఎంపీపీ సత్తినేని మాధవ్ మాట్లాడుతూ మనం పత్రిక సమాజంలోని చెడును వెలికితీస్తుందని, అతితక్కువ సమయంలోనే ప్రజల ఆదరణ పొందుతుందని ప్రతీ రోజు నేను మనం పత్రికను తప్పకుండా చదువుతానని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో మనం మరింత ప్రజల ఆదరణ పొందాలన్నారు. సమాజంలో మంచి, చెడును ప్రజలకు తెలియజేస్తే తప్పుచేసిన వారిని ప్రశ్నించే హక్కు కేవలం పత్రికా రంగానికే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎపీవో శ్రీనివాస్, ఏఈ వంశీకృష్ణ, ఎంపీటీసీ పిట్టల రమేష్, ఏఈ, కార్యదర్శి తిలక్, మనం రిపోర్టర్ గడ్డం తిరుపతి, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.



మనం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

దినఫలం (జనవరి 7)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

తలపెట్టిన పనులు నెరవేరుతాయి.ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి.ఆర్థికంగా పురోగతి సాధించే అవకాశాలున్నాయి. ఉద్యోగ పరిస్థితులు కూడా సానుకూలంగా ఉంటాయి.సహోద్యోగుల ఒత్తిడి పెరుగుతుంది.కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు.కానీ ఖర్చులు పెరిగి, ఒక్కో సారి అప్పులు చేయాల్సి వస్తుంది.పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు.ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన సహకారం లభించకపోవచ్చు.ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది.ఉద్యోగ పరిస్థితులు నిరాశ కలిగిస్తాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఉద్యోగంలో పైఅధికారుల మెప్పు పొందుతారు.ఇష్టపడిన ప్రాంతానికి బదిలీ అయ్యే సూచనలున్నాయి.అదనపు బాధ్యతలు ఉంటాయి.ఆదాయం బాగానే ఉంటుంది.ప్రేమ, పెళ్లివ్యవహారాలకు అనుకూల సమయం.కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఇష్టం లేని ప్రాంతాలకు బదలీ అయ్యే సూచనలున్నాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఖర్చులు అదుపు తప్పుతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. ఓ కుటుంబ సభ్యుడి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వాగ్వాదాలకు దిగకండి. ఆవేశకావేషాలకు ఇది సమయం కాదు. ఖర్చులకు కళ్లెం వేయాలి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఇంట్లో మనశ్శాంతి నెలకొంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. అర్థాష్టమ శని కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. పని భారం బాగా పెరుగుతుంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉద్యోగంలో తోటి ఉద్యోగులు తమ అవసరాలకు మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. రియల్టీ రంగంలోని వారికి కలిసి వచ్చే కాలం. ప్రయాణాలు ఎక్కువవుతాయి. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టుగా ఉంటుంది.గృహ సమస్యలు చికాకు పెడతాయి.ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.శుభ కార్యాలకు సంప్రదింపులు జరుపుతారు.ప్రేమల్లో తొందరపడకండి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగం మారడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో చికాకులు పెరుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. ప్రేమలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఇల్లు మారాలని నిర్ణయించుకుంటారు. స్థాన చలనానికి కూడా అవకాశం ఉంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి.పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అన్ని విధాలా అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. సమాజంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. పిల్లలకు సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆదాయానికి లోటు ఉండదు. అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి.

అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తాం

మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు

మంచిర్యాల, జనవరి 6, (మనం న్యూస్) : తాము అధికారంలోకి వస్తే నియోజకర్గంతోపాటు, మంచిర్యాల మున్సిపల్ ప్రజల సమస్యలను తూచా తప్పకుండా పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, ఆయన సతీమణి సురేఖ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 26, 27 వార్డుల్లో ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాత మంచిర్యాలలో అభిమానులు భారీ ఎత్తున ఆయనకు మద్దతుగా వచ్చి టపాసులు పేల్చి, కుంకుమతో తిలకం దిద్ది ఆహ్వానించారు. ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో తాము అధికారంలోకి వస్తే మున్సిపల్, నియోజకవర్గ ప్రజల సమస్యలను తూచా తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ప్రజలు విన్నవించుకుంటున్న సమస్యలను తాము నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి విషయంలో తాము ప్రజల సమస్యలు తీర్చేందుకు ఎల్లవేళా కృషి చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఏరియాలో ఎక్కువ మంది ప్రజలు తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, ఇండ్ల స్థలాలు కావాలని కోరుగుతున్నారని తెలిపారు. ఇట్టి విషయంలో గతంలోనే నియోజకవర్గంలో 7,500 మందికి ఇండ్ల పట్టాలను ఇప్పించడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామాలలో రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర లేదని పేర్కొంటున్నారని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే ప్రజలందరి సమస్యలు తప్పకుండా పరిష్కారిస్తామని పేర్కొన్నారు. ఎల్లవేళలా ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడంలో దృషి సారిస్తున్నానని పేర్కొన్నారు. గత వేసవిలో తాను వ్యక్తిగతంగా మున్సిపల్‌లోని 32 వార్డు ప్రజలకు తాగునీరు ట్యాంకర్ల ద్వారా అందించడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రజలందరికి చేదోడు వాదోడుగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కమలాకర్‌రావు, మాజీ కౌన్సిలర్లు బుద్దార్తి రాంచెందర్, దాసరి లచ్చన్న, పడాల మాధవి, గాండ్ల సత్తమ్మ, హేమలత, పెరుక రజిత-శ్రీనివాస్, గడ్డం అశోక్-ఉషారాణి, నాగుల శ్రీనివాస్, పెంట శ్రీనివాస్, మోహన్‌రెడ్డి-పల్లవి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఆవునూరి రవి, సతీష్, చిరంజీవి, చల్లా ప్రసాద్, శ్రీదేవి, సత్యం, జాడి నరేందర్, ఈసారపు రాజమౌళి, గోలివాడ రవీందర్, భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



కొక్కిరాల సురేఖకు తిలకం దిద్దుతున్న మహిళలు

ప్రభుత్వ కనుసన్నల్లోనే దళితులపై దాడులు

తెలుగుదేశం పార్టీ నాయకులు మెరుగు శ్రీనివాస్

పైగడపల్లి, జనవరి 06(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సమితి నాయకుల కనుసన్నల్లోనే దళితులపై దాడులు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ ఆరోపించారు.శనివారం ఆయన పత్రికా ప్రకటనలో ఈ విషయాన్ని లేవనెత్తుతూ అక్రమ దందాలను ప్రోత్సహిస్తూ, మాఫియాకు అండగా తెరాస నిలుస్తోందని, వీరి బలంతోనే రాష్ట్రంలో దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. అక్రమ ఇసుక మాఫియా లారీలను అడ్డుకున్న నేరానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల దళితులపై దాడులు, అక్రమ మొరం దందాను అడ్డుకున్నందుకు నిజామాబాద్ జిల్లాలో ఇద్దరు దళితులను ఎత్తుకెళ్ళి చిత్ర హింసలకు గురిచేశారు, కామారెడ్డిలో ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకు ఇసుక ట్రాక్టర్‌తోనే వీఆర్ఏను డీకొట్టి చంపారన్నారు.తెరాస హయాంలో దళితులకు రక్షణ లేదన్నారు.కమీషన్లకు కక్కుర్తిపడి తెరాస నాయకులు మాఫియాకు సహకరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా మాఫియాను కట్టడిచేసి, మాఫియాకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.వీరి వెంట పొనగంటి రాజయ్య, బొమ్మెన స్వామి, గొల్లపెల్లి నాగరాజు, కుందేళ్ల ముణి, బోగ భూమయ్యలు ఉన్నారు.



లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేలం పాటలు

ధీర్‌పూర్, జనవరి 06(మనం న్యూస్): ఈనెల 27 నుండి ఫిబ్రవరి 7వరకు నిర్వహించనున్న ధీర్‌పూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో పూజా సామాగ్రి, ప్రసాదాల విక్రయాలకోసం ఆలయ ఆవరణలో ఆలయ అధికారులు, చైర్మెన్ ఆధ్వర్యంలో శనివారం వేలం పాటలు నిర్వహించారు.ఇందులో భాగంగా లడ్డూ పులి హెర రూ. 2.16లక్షలు, గండ దీపం నూనె విక్రయం కోసం రూ. 1.36 లక్షలు, కొబ్బరి ముక్కలు రూ.33 వేలు, పట్టెనామాలు కోర మీసాలు రూ. 1.27 లక్షలకు వేలం ద్వారా ఖరారుకాగా, కొబ్బరి కాయల టెండర్ సరియైన పాటాదారులు లేకపోవడంతో వాదా వేసినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ వేలం పాటల్లో ఆలయ పరిశీలకులు నవీన్, ఈట శ్రీనివాస్, చైర్మెన్ వంగపెల్లి చంద్రశేఖర్‌రావు, ధర్మకర్తలు చల్ల రాములు, మల్లేశం, రమణ, జడ్పీటీసీ భుక్య సరళ,సర్పంచ్ అనితా గంగాధర్, ఎంపీటీసీ జమున రమేష్, మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, ఉప సర్పంచ్ ఆంజనేయులు, గుండేటి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



వేలం పాటల దృశ్యాలు



చెక్కులు అందజేస్తున్న దృశ్యం

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

సారంగాపూర్, జనవరి 06(మనం న్యూస్): మండలంలోని పెంబట్ల, కోనాపూర్ గ్రామాలలో శనివారం స్థానిక గ్రామ రెవెన్యూ అధికారి ముగ్గురు లబ్దిదారులు మరిపెల్లి అనూష, ఎనగందుల మల్లీశ్వరి, ఏనుగుల కోమలతలకు రూ. 2.25 లక్షల చెక్కులను అందజేశారు.ఈకార్యక్రమంలో ఇరు గ్రామాల సర్పంచ్‌లు గురునాథం లక్ష్మి మల్లారెడ్డి, తోడేటి శేఖర్ గౌడ్, ఎంపీటీసీ సభ్యులు కోలపాక లక్ష్మీరాజం, లబ్దిదారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసి చైర్మన్



చెక్కులను పంపిణి చేస్తున్న దృశ్యం

గోదావరిఖని, జనవరి 06, మనంన్యూస్ : పేదల సంక్షేమం కోసమే టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను చేపడుతుందని తెలంగాణ ఆర్టీసి చైర్మన్ సోమారపు సత్యానారయణ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎమ్మెల్యే కోత్త క్యాంపు కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రామగుండం నియోజకవర్గానికి సంబందించి కళ్యాణాలక్ష్మి చెక్కులను పంపిణి చేసారు. రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిధిగా హజరై ఆర్టీసి చైర్మన్ చెక్కులను పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిషన్ కాకతీయ, మిషన్ భగిరధ, కాళేశ్వరం ప్రాజెక్టు ఇలా పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని తెలిపారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కోటి ఎకరాలకు నీరు అందించాలనే సంకల్పంతో టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు పోతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలందరు ఆశీర్వదించాలని పేర్కో న్నారు. కళ్యాణ లక్ష్మి పథకంలో ఎవరైనా దళారులు డబ్బులు అడిగితే ఇవ్వవ ద్దని పూర్తి పారదర్శకంగా ఉందని అధికారులు కూడా ప్రజలకు సూచించాలని, ప్రజలకు వారధిగా ఉండి పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎంపీపీ ఆడెపు రాజేశం, వైస్ ఎంపీపీ పవన్, తెరాస కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, కార్పోరేటర్లు మెరుగు నరేష్, కత్తెరమల్ల సూజత, దాసరి సావిత్రి, వశ్రీన బేగం,సర్పంచ్‌లు ఎంపీటీసీలు, తెరాస కోఆర్డీనేటర్స్ మంచికంట్ల భిక్షపతి, నీరటీ శ్రీనివాస్, ఎండి అక్రమ్, పట్టణ అధ్యక్షులు సీహెచ్ రత్నకర్, బక్కి కిషన్, సమ్మరావు, వంగ వీరస్వామి, అనిల్‌యాదవ్, అంతర్గం తెరాస మండల అధ్యక్షులు మాడ నారయణరెడ్డి, నాయకులు దూబాసి మల్లేష్, నగునూరి రాజు, రాజేస్, బిక్కినేని నర్సింగరావు, రాజిరెడ్డి, తో పాటు తదితరులు పాల్గోన్నారు.

ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోంది



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

గోదావరిఖని,జనవరి 06, మనంన్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం మాదిగలపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని బీజేపి జిల్లా అధ్యక్షులు కాశిపేట లింగయ్య, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, మాదిగ యువసేన తెలుగు రాష్ట్రాల ఇంచార్జ్ మంథని శ్యాముల్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం శాంతియుతంగా తమ కార్యలయంలో దీక్ష చేస్తుంటే పోలీసులు ఆయనను ఆరెస్ట్ చేసి జైలుకు పంపించడం సరైంది కాదని వారు అన్నారు. మందకృష్ణను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. 24 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఉద్యమం చేస్తున్నారని, మాదిగలను అణచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. వర్గీకరణకు బీజేపి ప్రభుత్వం సానుకులంగా ఉందని పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేసారు. లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చెపడతామని హెచ్చారించారు. ఈ విలేఖరుల సమావేశంలో అఖిల పక్ష ఎమ్మార్పీస్ నాయకులు రాజరత్నం, చంద్రశేఖర్, ఇరికల్ల కనకయ్య, పెద్దెల్లి ప్రకాష్, తిప్పారాపు శ్రీనివాస్, కనుకుంట్ల సమ్మయ్య, ఇంజం సాంబశివరావు, పద్మ, మల్లేష్, నాగారాజు తదితరులు పాల్గోన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని, జనవరి 06, మనంన్యూస్ : గోదావరిఖని గౌతమినగర్‌లోని ఉమా మాహేశ్వర రైస్ మిల్లులో చనిపోయిన బీహార్ కార్మికుడు ఆకస్మికంగా చనిపోతే ఆ కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ అన్ని ప్రజా సంఘాలు రాస్తారోకో చేస్తే పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయాడాన్ని నిరసిస్తూ గోదావరిఖని బాస్కర్‌రావు భవన్‌లో శనివారం యువజన విద్యార్థి కార్మిక సంఘాల నాయకులు రౌండ్ టెబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...మేము రింటూ సదార్ కార్మికుడికి న్యాయం చేయాలంటూ చేసిన పోరాటంతోనే ఉమామహేశ్వర రైస్ మిల్ యాజమన్యం దిగివచ్చి కార్మికుడి కుటుంబానికి 1.30వేల రూపాయలను ఇవ్వడం జరిగిందని అన్నారు. మా పోరాట ఫలితమే అని అన్నారు. శాంతియుతంగా అన్ని సంఘాలు రాస్తారోకో చేస్తుంటే పోలీసులు తమపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. 3గంటలకు పైగా స్పందించని పోలీసులు రాస్తారోకో చేయకుండా ఆపడం జరిగిందని విమర్శించారు. ఉమామాహేశ్వర రైస్‌మిల్ కార్మికుడికి న్యాయం చేయాలని ఓ వైపు మేమంతా పోరాటం చేస్తుంటే చాంబర్ ఆఫ్ కామర్స్, మరికొంత మంది నాయకులు వాళ్లతో ములాఖాత్ కావడం బాధకరమని ఆరోపించారు. వెంటనే తమపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్య క్రమంలో రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మార్కపూరి సూర్య, బీసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మండల రమేష్, ఎన్ఎస్‌యుఐ టౌన్ అధ్యక్షులు ఎంచర్ల మహేష్, ఐఎఫ్‌టియు విశ్వనాద్, ఎఐటియుసి ఆర్జీ-1 కార్యదర్శి శనిగల శ్రీనివాస్, ఏఐఎ స్ఎఫ్ సుద్దాల అనురాజ్, నాయకులు కృష్ణయాదవ్, రాజయ్య, జిమ్ సమ్మన్న, రానవేణి సుధీర్, గోసిక పవన్, సతీష్, రాజు తదితరులు పాల్గోన్నారు.

ప్రతిభ కనబరిచినవారికి ఘన సన్మానం



సన్మానించిన దృశ్యం

రాంమందిర్‌ఏరియా, జనవరి 06, మంన్యూస్ : గత సంవత్సరం డిసెంబర్ 29.30 తేదిలలో మాస్టర్స్ ఆథ్లేటిక్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో బెల్లంపల్లి నిర్వహించిన పోటీలలో ప్రతిభకనబరిచి బంగారు పథకాలను సాధిం చారు ఫిబ్రవరి 21 నుండి 25వ తేది వరకు కర్ణటక రాష్ట్రలని బెంగుళూరులో నిర్వహించే జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన కటకం రఘు, పైడాకుల సంప త్‌లనుమేడిపెల్లి ఓసిపిలోని పిఓ ఆఫీస్‌లో శనివారం ప్రాజెక్టు ఆఫీసర్ యం.నరేందర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇంక మరెన్నో బంగారు పథాకాలతో పాటు బహుమతులను సాధించాలని పిలు పునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో గని మేనేజర్ గోవిందరావు, సేఫ్టి ఆఫీసర్ తిరుపతి, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. శ్రీనివాస్, సర్వే ఆఫీసర్ రాఘవేందర్‌రావు, సుజిత్, డిప్యూటి మేనేజర్, యూనియన్ ప్రతినిధులు గండ్ర దామోదర్, జనగాం శ్రీనివాస్‌గౌడ్ పాల్గోన్నారు.

నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి

గోదావరిఖని, జనవరి 06, మనంన్యూస్ : మహరాష్ట్రలో దళితులపై మతశక్తుల దాడులకు నిరసనగా అఖిల పక్షం ఆధ్వర్యంలో నేడు గోదావరిఖని పట్టణంలో నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు అఖిల పక్ష నాయకులు గుమ్మడి కుమారస్వామి, మాదాసు రామ్మూర్తి, పులి మోహన్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఎస్సి ఎస్టీ కార్యలయం నుండి అంబేద్కర్ విగ్రహాం వరకు జరిగే ర్యాలీలో సీపీ ఎం, సీపీఐ, కాంగ్రెస్,దళిత సంఘాలు, పౌరహక్కుల సంఘం ఇతర ప్రజా సంఘాలు పాల్గోంటాయని వారు పేర్కోన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గోని విజయంవంతం చేయాలని పిలుపునిచ్చారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం

- ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ వై.గట్టయ్య



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని,జనవరి 06, మనంన్యూస్ : కార్మికులకు ఇచ్చిన హామీలను టీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ వై.గట్టయ్య అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా గోదావ రిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేని గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ముడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు సింగరేణి కార్మికులకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆయన విమర్శి ంచారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులకు ఎన్నో వాగ్ధానాలను చేసారని వెంటనే వాటిని నేరవేర్చాలని డిమాండ్ చేసారు. అలాగే ఈ నెల 3వ తేదిన కోత్తగుండెంలో ఏఐటియుసి కౌన్సిల్ సమావేశాలు జరిగాయని కార్మికుల సమస్యల పరిష్కారానికి కోన్ని తిర్మానాలు చేసామని పేర్కోన్నారు. ఈ నెల 11.17వ తేదిలలో సింగరేణి వ్యాప్తంగా అన్ని బోగ్గు గనుల పై దర్నాలు, జనరల్ మేనేజర్ కార్యలయల ముందు దర్నాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేఖరుల సమావే శంలో నాయకులు మడ్డి ఎల్లయ్య, వెంకట్‌రెడ్డి, రత్నం, శ్రీనివాస్ జాకబ్, ప్రసాద్, మల్లయ్య, కనకయ్య, మల్లేష్, ప్రభుదాస్, పరమాత్మ, రవీందర్ తదితరులు పాల్గోన్నారు.

సమ్మక్క-సారలమ్మ ఆదాయంలో 30శాతం అభివృద్ధికి కేటాయించాలి



వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

రాంమందిర్‌ఏరియా, జనవరి 06, మనంన్యూస్ : సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం నుండి 30శాతం జనగామ శివాలయం అభివృద్దికి కెటయించాలని జనగామ గ్రామస్థులు కార్య నిర్వహాణ అధికారికి శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు బాద్యులు మాట్లాడుతూ.. 1992వ సంవత్సరంలో జనగావు గ్రామంలోని భూముల్లో శ్రీ సమ్మక్క సారలమ్మ వెలసిందని, సమ్మక్క సారలమ్మ పేరుగాంచి 26సంవత్సరాలుగా అత్యంత వైభవంగా కోనసాగుతందని తెలిపారు. ఇదే విషయంపై గతంలో ఉన్న అధికారులకు పిర్యాదు చేయగా జనగామ శివాలయ అభివృద్దికి 10శాతం కెటయించరని అ తర్వాత 10వేల రూపాయల నుండి 20వేల రూపాయలకు పెంచారని అన్నారు. ప్రసుత్తం శివాలయం అభివృద్దికి 30శాతం కెటయించాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తోకల రమేస్, బీజేపి నియోజకవర్గ కన్వీనర్ మారం వెంకటేష్, టీఆర్ఎస్ నాయకులు పైడిపెల్లి ఎనివాస్, దాసరి అనంద్, బండారి వెంకటేశ్వర్లు, బీజేపీ యూత్ నాయకులు సింగిర్ మహేందర్, శివకుఆమర్ పాల్గోన్నారు.

రాజన్న క్షేత్రంలో
శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు


త్యాగరాజస్వామి వారి చిత్రపటంతో ఊరేగింపు

వేములవాడ, జనవరి 6, మనం న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను బుధవారం వరకు ఐదు రోజుల పాటు నిర్వహిస్తారు. శనివారం ఉదయం కళాభవన్‌లో ఏర్పాటుచేసిన శ్రీత్యాగరాజ ఆరాధనోత్సవాల సందర్భంగా 7.25 గంటలకు స్వామి వారి చిత్రపటంతో పటంతో పట్టణ పురవీధుల గుండా నగర సంకీర్తన నిర్వహించారు. పంచరత్న గానాన్ని గీత, నరహరి, బి రేవతి, లత, పద్మలత, అనుపమ బృందంచే నిర్వహించగా పలువురిని ఆకట్టుకుంది. సాయంత్రం 4 గంటలకు సిద్దిపేటకు చెందిన పవన్‌కుమార్ ఆలపించిన భక్తి సంగీత విభావరి, డి వర్ధిని ఎఐఆర్ వారి శాస్త్రీయ సంగీత కచేరికి భక్తులు మంత్రముగ్ధులైయ్యారు. మొదటి రోజు ప్రారంభ కార్యక్రమంలో నగరపంచాయితీ చైర్‌పర్సన్ నామాల ఉమా–లక్ష్మీరాజం, వైస్‌చైర్మన్ ప్రతాప రామకృష్ణ, టీఆర్ఎస్ నాయకులు పుల్కం రాజు, నామాల లక్ష్మీరాజం, గూడూరి మధు, తేదేపా నాయకుడు సుదర్శన్‌యాదవ్, పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.


కళాభవన్‌లో ఉత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం








2019 ఎన్నికలలో కాంగ్రెస్‌దే అధికారం

దండేపల్లి, జనవరి 6, (మనం న్యూస్) : రాబోవు 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. శనివారం దండేపల్ల మండలం గూడెం మేదరిపేట గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హాయంలోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని, కార్యకర్తలు నిరంతరం ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇటీవల గూడెం గ్రామానికి చెందిన దమ్మ రాజయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయాల ఆర్థిక సహాయం చేశారు. మేదరిపేట గ్రామానికి చెందిన బల్ను బుచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించారు. నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం త్రిమూర్తి, జాబ్‌కాంతరావు, తోట లక్ష్మయ్య, బొమ్మెన మల్లేష్, మంతెన రాజేందర్, కస్తూరి నాగేష్ పాల్గొన్నారు.

చిన్నారులకు చిట్కాలు....
చదువుకు సులువు మార్గాలు....


ప్రభుత్వ పథకం పోస్టరు


ఏబీసీడీ, వర్ణమాల, జంతువులు, పండ్లు, కలర్స్, పక్షులు,కూరగాయల పోస్టరు


చిన్నారుల భోజన పట్టిక

కోనరావుపేట, జనవరి 6 (మనం న్యూస్) : చిన్నారులకు ఏ విషయం చెప్పినా కొంత మేరకే నేర్చుకుంటారు. అదే దానిని కృత్యరూపంలో, బొమ్మల రూపంలో వివరిస్తే ఇట్టే గుర్తుంచుకుంటారు. గోడల పై పోస్టర్లు ఏర్పాటు చేసి నిత్యం చిన్నారుల చేత పునశ్చరణ చేయిస్తే ఎప్పటికీ మరిచిపోరు. ఈ విధానాన్ని జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించి, గర్భిణులు, బాలింతలు తీసుకునే ఆహారం, వాటి నియమాలను తెలియజేసే వివరాలన్నింటినీ పొందుపర్చడం వల్ల వారికి ఎంతో ఉపయోగపడుతుంది.రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ, సిరిసిల్లలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. వాటికి ఆరేళ్లలోపు చిన్నారులు, గర్భిణులు, బాలింతలు వస్తుంటారు. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య ఇక్కడే నేర్పుతారు. కేంద్రాలకు వచ్చే మూడేళ్లలోపు చిన్నారులకు బాలామృతం, 15 గుడ్లు సైతం అందజేస్తున్నారు. మూడు

అంగన్‌వాడీల్లో గోడ పోస్టర్లు..
ఇట్టే తెలిసేలా బోధనా పద్ధతులు

నుంచి ఆరేళ్లలోపు వారికి నిత్యం గుడ్డు, బాలామృతం, మురుకులు, ఆరోగ్య లక్ష్మి ద్వారా గర్భిణులు, బాలింతలకు పోషకాలతో కూడిన భోజనాన్ని వడ్డిస్తున్నారు. రోజూ ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి.

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు.....

జిల్లాలో 560 అంగన్‌వాడీ కేంద్రాలుండగా, ఇందులో 26 చిన్న కేంద్రాలున్నాయి. 560 మంది టీచర్లు, 560 మంది ఆయాలు విధులు నిర్వహిస్తున్నారు. 1 నుంచి 7 నెలల శిశువులు 3,797 మంది, 1 నుంచి 3 సంవత్సరాల్లోపు చిన్నారులు 13,344 మంది, 3 నుంచి 6 ఏళ్లలోపు పిల్లలు 15,861 మంది ఉన్నారు. గర్భిణులు 4.272 మంది, బాలింతలు 3982 మంది ఉన్నారు.

అన్ని విషయాలు తెలిసేలా...

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇటీవల పోస్టర్లను ఏర్పాటు చేయడం గమనార్హం. ఆయా కేంద్రాల కార్యకర్తలు రూ.2 వేల వరకు వెచ్చించి, ఫ్లెక్సీలు, పోస్టర్లు అతికించారు. వర్ణమాల, ఆంగ్ల అక్షరాలు, అంకెలు, పండ్లు, జంతువులు, కూరగాయలు, పక్షులు, రంగుల వివరాలకు సంబంధించిన వాటిని ఏర్పాటు చేశారు. ఓ వైపు చిన్నారులకు నేర్పిస్తూనే ఆయా అంశాలకు సంబంధించి చిత్రాలను చూపిస్తూ, వాటి గురించి వివరిస్తున్నారు. వీటిని చూసి నేర్చుకోవడం వల్ల మర్చిపోకుండా ఉండటానికి దోహదపడుతుందనీ కార్యకర్తలు చెబుతున్నారు. మరోవైపు గర్భిణులు తీసుకోవాల్సిన సమతౌల్య ఆహారం, తల్లిపాల ప్రాధాన్యం, ఆరునెలల నుంచి ఏడాది వరకు, మూడేళ్ల లోపు చిన్నారులకు అందాల్సిన ఆహారం వివరాలు, పూర్వ ప్రాథమిక విద్య అమలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలవుతున్న పథకాలు, చిన్నారులకు వడ్డించే వాటి తదితర వివరాలతో కూడిన పోస్టర్లు ఆకట్టుకుంటున్నాయి. దీంతో పాటు చిన్నారి వారి వయస్సుకు తగ్గట్టు ఎంత బరువు ఉండాలనే వివరాలు, అంగన్‌వాడీ కేంద్ర జనాభా వివరాల పట్టికను రూపొందించి ఏర్పాటు చేశారు. వీటి వల్ల చిన్నారులకు ఆయా విషయాలు సులభంగా అర్థమవుతున్నాయనీ రాజన్న సిరిసిల్ల జిల్లా సీడీపీవో ఎం. సరస్వతి తెలిపారు. గర్భిణులు, బాలింతలు వారు తీసుకునే పౌష్టికాహార వివరాలను తెలియజేసేందుకు అన్ని కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేయించినట్లు వివరించారు.


వట్టిమల్లలో చిన్నారులకు బొమ్మల పుస్తకాలు చూపుతున్న కార్యకర్త శీలా


నిమ్మపల్లిలో చిన్నారులకు బోధిస్తున్న కార్యకర్త విజయ




వట్టిమల్లలో ఆయా రకాల పోస్టర్లు

అక్రమంగా బెల్టుషాపులు నిర్వహిస్తే
చట్టరీత్యా కేసులు


స్వాధీనం చేసుకున్న బీర్లు చూపుతున్న సీఐ, ఎస్సైలు

కోనరావుపేట, జనవరి 6 (మనం న్యూస్): అనుమతులు లేకుండా అక్రమంగా గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుంటామనీ ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ శాఖ సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయనే మాట్లాడుతూ శనివారం మండలంలోని బావుసాయిపేట గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న అన్నామేరీ బెల్టుషాపు పై దాడి చేసి 9 బీర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా నిమ్మపల్లి శివారు దేవుని తండా, బావుసాయిపేట శివారు తండా గోవిందరావుపల్లి తండా, లచ్చపేట తండా, వట్టిమల్ల హనుమాన్ తండాల పై తెల్లవారు జామున దాడులు నిర్వహించమన్నారు. ఇందులో 25 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేయగా, మరో 2 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. కాగా నాటు సారా తయారు చేసి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దనీ, స్వయం ఉపాధి పై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలను ప్రవేశ పెట్టుతుందనీ, దానిని గిరిజనలు ఉపయోగించుకోవాలన్నారు. నిషేదిత నాటు సారా తయారీ చేసి, జైలు పాలు కావద్దన్నారు. మారుతున్న కాలంతో పాటు తండావాసులు మారాలన్నారు. నాటు సారా తయారీ చేసిన వారి కోసం విచారణ చేపట్టామనీ అన్నారు. ఈ దాడుల్లో ఎస్సైలు స్వప్న, భారతీ, సిబ్బంది శ్రీనివాస్, ప్రవంతి, రఘుకుమార్, సుధాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.


గిరిజన తండాల్లో అవగహన కల్పిస్తున్న సీఐ చంద్రశేఖర్

ప్రజాధారణ పొందుతున్న మనం దినపత్రిక
మనం క్యాలెండర్ ఆవిష్కరణలో సీఐ విజయ్‌కుమార్


రుద్రంగిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహసిల్దార్

వేములవాడ, జనవరి 6, మనం న్యూస్: నూతనంగా ఆవిర్భవించిన మనం దినపత్రిక అనతి కాలంలోనే పలు విశ్లేషణాత్మక కథనాలు రాస్తూ అవినీతిపై పోరాటం చేస్తుందని చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో మనం దినపత్రిక 2018 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా వెలువడ్డ మనం దినపత్రిక పలు మానవీయ కోణాల వార్తలు రాస్తూ ప్రజల మన్నలను పొందుతుందున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అత్యధిక సర్కిలేషన్‌తో ముందుకు వస్తూ పాఠకుల మన్నలను పొందడం అభినందనీయమన్నారు. మనం పత్రిక మారుమూల ప్రాంతంలో కూడా రానున్న రోజుల్లో విస్తరించాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అన్ని హంగులతో రూపొందించిన క్యాలెండర్‌ను చూసి గర్వించారు. అలాగే రుద్రంగి మండలకేంద్రంలో మనం క్యాలెండర్‌ను తహసిల్దార్ రమేష్‌బాబు, డిప్యూటి తహసిల్దార్, నేరెళ్ల హన్మంతగౌడ్‌లు ఆవిష్కరించారు. ఇక్కడ వీరు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ రుద్రంగి మండలంలో మనం పత్రిక అవినీతి అక్రమాలపై కథనాలు రాయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎస్ఐ మల్లేశం గౌడ్, వేములవాడ ఆర్‌సి ఇంచార్జ్ మహ్మద్ రఫీ, సీనియర్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మహ్మద్ అజీం, నందాడపు అంజయ్య, వీడిసి చైర్మన్ మాడిశెట్టి ఆనందం, ఆర్ఐ శ్రీకాంత్, చందుర్తి రిపోర్టర్ లాండె ప్రసాద్, పాత్రికేయుడు చందులు పాల్గొన్నారు.


చందుర్తిలో మనం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ విజయ్‌కుమార్

స్వచ్ఛ్ సర్వేక్షన్‌ను ఉద్యమంలా చేపట్టాలి
నగర పంచాయితీ ఛైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హుజూరాబాద్, మనంన్యూస్ : స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని ఓ ఉద్యమంలా చేపట్టి విజయవంతానికి కృషి చేయాలని నగర పంచాయితీ ఛైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయితీ కార్యాలయం నుండి మొదలైన ర్యాలీ పట్టణంలోని పలు వీధుల గుండా స్వచ్ఛ సర్వేక్షన్‌పై నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకొని మానవహారం ఏర్పాటు చేశారు. విద్యార్థులచే స్వచ్ఛ సర్వేక్షన్‌పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో పట్టణ ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా పట్టణంలో పరిశుభ్రత పాటిస్తారని అన్నారు. ప్రత్యేకంగా పరిసరాల పరిశుభ్రత, ఫిర్యాదుల కోసం నగర పంచాయితీ యాప్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో నగర పంచాయితీకి సంబంధించిన పూర్తి సమాచారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ యాప్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని నగర పంచాయితీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్రతి కార్యక్రమంలో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. ఖాళీ స్థలాల్లో చెత్త చెదారం వేయకూడదని, మల మూత్ర విసర్జన చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ వైస్ ఛైర్మన్ తాళ్ళపల్లి రజిత – శ్రీనివాస్, కమిషనర్ వెల్దండి సమ్మయ్య, కౌన్సిలర్లు కళ్ళెపల్లి రమాదేవి, అపరాజ ముత్యంరాజు, కొయ్యాడ కమలాకర్, ప్రతాప తిరుమల్‌రెడ్డి, పాల కిషన్, చెట్టి శ్రీనివాస్, చింత శ్రీనివాస్, యాదగిరినాయక్, కో–అప్షన్ మెంబర్ ఇమ్రాన్, నగర పంచాయితీ సిబ్బంది ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, అనిల్, మెప్మా సిబ్బంది రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.




మానవహారంగా ఏర్పడ్డ విద్యార్థులు

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

జాబ్ పాయింట్

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

సిండికేట్ బ్యాంక్.. దేశవ్యాప్తంగా ఉన్న తన బ్రాంచ్‌ల్లో 500 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఎంపికైనవారికి బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో ఏడాది పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి జూనియర్ మేనేజ్‌మెంట్ గ్రేడ్/స్కేల్-1 హోదాల్లో పీవోగా నియామకం కల్పిస్తారు.

- **పోస్టు - ఖాళీలు:** పీవో - 500 (అన్‌రిజర్వ్‌డ్ - 252, ఓబీసీ - 135, ఎస్సీ - 75, ఎస్టీ - 38)
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులు/తత్సమాన గ్రేడ్‌తో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 55 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.
- **వయసు:** 2017 అక్టోబర్ 1 నాటికి 20 -28 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చ ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- **పరీక్ష విధానం:** ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్ష రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి ఆబ్జెక్టివ్ టెస్ట్, మరొకటి డిస్క్రిప్టివ్ టెస్ట్. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో భాగంగా రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, జనరల్ అవేర్‌నెస్ అనే నాలుగు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్ నుంచి 50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 మార్కులకు 200 ప్రశ్నలు ఇస్తారు. తప్పుగా గుర్తించిన ప్రశ్నలకు నెగెటివ్ మార్కులు కూడా ఉంటాయి. రెండు గంటల వ్యవధిలో పరీక్ష రాయాలి. డిస్క్రిప్టివ్ టెస్ట్‌లో భాగంగా ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి రెండు ప్రశ్నలు 50 మార్కులకు ఇస్తారు. దీన్ని అర్హత పరీక్షగా మాత్రమే పరిగణిస్తారు. దీనికి కేటాయించిన సమయం 30 నిమిషాలు. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైనవారిని మౌఖిక పరీక్ష, బృంద చర్చకు ఎంపిక చేస్తారు. ఆబ్జెక్టివ్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- **రెండు తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- **దరఖాస్తు రుసుం:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు రూ.100, మిగిలిన అభ్యర్థులకు రూ.600
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** www.syndicatebank.in



టీఎస్ ట్రాన్స్‌కోలో 1604 పోస్టులు

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ (టీఎస్ ట్రాన్స్‌కో) 1604 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టులు - ఖాళీలు:** జూనియర్ లైన్‌మ్యాన్ (జేఎల్ఎం) - 1100, సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) -174, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) - 330 (ఎలక్ట్రికల్-250, సివిల్ - 49, టెలికాం - 31)
- **వేతన శ్రేణి:** జేఎల్ఎం - రూ.15,585-రూ.25,200; సబ్ ఇంజనీర్/ఎలక్ట్రికల్ - రూ.20,535-రూ.41,155; ఏఈ-రూ.41,155-రూ.63,600.
- **అర్హతలు:** జేఎల్ఎం: పదో తరగతి/తత్సమానంతోపాటు ఎలక్ట్రికల్/వైర్‌మ్యాన్ ట్రేడ్‌లో ఐటీఐ లేదా ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో రెండేళ్ల ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్స్ ఉత్తీర్ణత.
- **సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్):** ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా/తత్సమానం
- **ఏఈ:** సంబంధిత విభాగాలను బట్టి ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/సివిల్/టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ/ఏఎంఐఈ ఎగ్జామినేషన్‌లో సెక్షన్ 'ఎ', సెక్షన్ 'బి' ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయసు:** జేఎల్ఎంకు 18-35 ఏళ్లలోపు; సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), ఏఈ పోస్టులకు 18-44 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేరకు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** రాత పరీక్ష ఆధారంగా ఉంటుంది. జేఎల్ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులకు 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో రెండు సెక్షన్లు ఎ, బి ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో 65 ప్రశ్నలు ఇస్తారు, ఇందులో జేఎల్ఎంకు ఐటీఐ, సబ్ ఇంజనీర్‌కు డిప్లొమా ట్రేడ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. సెక్షన్ -బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ రెండు పోస్టులకూ ఉమ్మడిగా ఉంటుంది. ఇందులో 15 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- ఏఈ పోస్టులకు రాతపరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలతో నిర్వహిస్తారు. ఇందులోనూ రెండు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో సంబంధిత విభాగం నుంచి 80 ప్రశ్నలు, సెక్షన్-బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 20 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- **గమనిక:** జేఎల్ఎం పోస్టుల అభ్యర్థులకు పోల్/టవర్ క్లైంబింగ్ నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణులైతేనే ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు రుసుం:** రూ.220 (అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.100 + ఎగ్జామినేషన్ ఫీజు - రూ.120); ఎస్సీ/ఎస్టీ/బీసీ/దివ్యాంగులకు ఎగ్జామినేషన్ ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **జేఎల్ఎం పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** జనవరి 20, 2018
- **సబ్ ఇంజనీర్ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** ఫిబ్రవరి 5, 2018
- **ఏఈ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** tstransco.cgg.gov.in

ఎయిమ్స్‌లో సీనియర్ రీసెర్చ్ ఫెలో

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్).. సీనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్)
- **వ్యవధి:** నవంబర్ 2020 వరకు
- **వేతనం:** నెలకు 28,000తోపాటు 24 శాతం హెచ్ఆర్ఏ
- **అర్హత:** ఎంఎస్సీ (లైఫ్ సైన్సెస్), నెట్/గేట్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల పరిశోధన అనుభవం. మాలిక్యులర్ బయాలజీ, మైక్రోఆర్ఎన్ఏ ప్రొఫైలింగ్ తదితర అంశాల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** www.aiims.edu

సీఐఎస్ఎఫ్‌లో 118 పోస్టులు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) .. స్పోర్ట్స్ కోటాలో 118 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

పోస్టులు - ఖాళీలు - అర్హతలు

1. **అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యూటివ్):** 31 పోస్టులు
   - **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ
   - **వయోపరిమితి:** 20-25 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
   - **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 170 సెం.మీ, ఛాతీ - 80-85, మహిళలు 157 సెం.మీ ఎత్తు ఉండాలి.
2. **హెడ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ):** 87 పోస్టులు
   - **అర్హత:** 10+2 ఉత్తీర్ణత లేదా తత్సమానం.
   - **వయోపరిమితి:** 23 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
   - **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 167 సెం.మీ, ఛాతీ - 81-86, మహిళలు 153 సెం.మీ ఎత్తు ఉండాలి.
   - **వైద్య ప్రమాణాలు:** రెండు పోస్టులకు అభ్యర్థులు ఎలాంటి దృష్టి దోషం లేకుండా ఉండాలి.


విభాగాలు - ఖాళీలు

1. అథ్లెటిక్స్ (మెన్): 10 పోస్టులు
2. అథ్లెటిక్స్ (ఉమెన్): 10 పోస్టులు
3. బాక్సింగ్ (మెన్): 4 పోస్టులు
4. బాక్సింగ్ (ఉమెన్): 5 పోస్టులు
5. బాస్కెట్‌బాల్ (మెన్): 10 పోస్టులు
6. ఫుట్‌బాల్ (మెన్): 10 పోస్టులు
7. జిమ్నాస్టిక్స్ (మెన్): 3 పోస్టులు
8. హాకీ (మెన్): 6 పోస్టులు
9. జూడో (మెన్): 5 పోస్టులు
10. జూడో (ఉమెన్): 5 పోస్టులు
11. షూటింగ్ (మెన్): 10 పోస్టులు
12. షూటింగ్ (ఉమెన్): 6 పోస్టులు
13. స్విమ్మింగ్ (మెన్): 8 పోస్టులు
14. వాలీబాల్ (మెన్): 10 పోస్టులు
15. రెజ్లింగ్ (మెన్): 6 పోస్టులు
16. వెయిట్ లిఫ్టింగ్ (మెన్): 5 పోస్టులు
17. వెయిట్‌లిఫ్టింగ్ (ఉమెన్): 5 పోస్టులు

- **ఎంపిక:** సంబంధిత క్రీడా ఈవెంట్‌లో ట్రైల్ టెస్ట్, ప్రొఫిషియెన్సీ టెస్ట్, ఫైనల్ సెలెక్షన్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** రూ.100. ఎస్సీ, ఎస్టీలకు, ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తి చేసిన దరఖాస్తులను, సర్టిఫికెట్లను నోటిఫికేషన్‌లో సూచించిన చిరునామాలకు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 25, 2018
- **వెబ్‌సైట్:** http://www.davp.nic.in/

భాదితుణ్ణి పరమర్శించిన డిఎఫ్‌వో

భాదితున్ని పరామార్శిస్తున్న డిఎఫ్‌వో



బెజ్జూర్ జనవరి 06 మనం న్యూస్ : బెజ్జూర్ మండ లంలోని రేచిని గ్రామానికి చెందిన మొర్లే గణపతి ఇటీవల ఎలుగుబంటి దాడిలో గాయాలు కాగా ఆయనను శనివారం డిఎఫ్‌వో లక్ష్మణ్‌రంజిత్ నాయక్, ఎఫ్‌డివో నరసింహారెడ్డిలు పరమార్శించారు. ఆయన క్షేమసమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.తక్షణ ఆర్థిక సహాయం కింద పదివేలు అందినావాల లేదాని అడిగి తెలుసుకున్నారు.పూర్తి చికిత్స అనంతరం ఆయన అయిన ఖర్చును ప్రభుత్వం నుండి అందేల చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.కన్ను కోల్పోయిన దృశ్య తగు ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. ఆయన వెంట ఎఫ్ఆర్‌వో రాంమోహన్, సెక్షన్ అధికారి శ్రావణ్‌కుమార్, సిబ్బంది మోహన్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

-ఎఐవైఎఫ్ ఎస్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో ఒక్క రోజు దీక్ష

దర్మారం,మనం న్యూస్:పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిగా మార్చి మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ ఎఐవైఎఫ్ ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఒక్క రోజు దీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్దన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు ఎఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు మద్దెల దినేష్,ఆరెపెల్లి మానస్ కుమారులు మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి 250 పడకల ఆసుపత్రిగా మార్చాలని ప్రజలకు నాణ్యమైన వేద్యాన్ని అందించాలని ,అన్ని రకాల పరికరాలను ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్య నిపుణులను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని 14 మండలాల ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు .వైద్యాని కి బడ్జెట్‌లో అదిక నిధులు కేటాయిస్తున్నా స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్లఅబివృద్ధి కుంటుపడుతుందని విమర్శించారు.ఆసుపత్రిని అబివృద్ది పరచి మెరుగైన వైద్యం అందించే వరకు ఎఐవైఎఫ్ దశల వారిగా పోరాటం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎఐవైఎఫ్ ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులుతాండ్ర సదానందం,కొక్కిన రవీందర్‌గౌడ్,పెర్క సతీష్,విజయ్,తాళ్ళపెల్లి సురేందర్,చంద్రగిరి విజయ్,ఈర్ల విజయ్ ,శంకర్,మంజుల,లక్ష్మి,సరోజన,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

జమ్మికుంట -మనంన్యూస్ (జనవరి6): గత 23 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను అక్రమంగా అరెస్ట్ కు నిరసిస్తూ శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంఆర్‌పిఎస్ నాయకులు మూతికి నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు దొగ్గలభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు కు హామి ఇచ్చి ఇప్పుడు ఏమిపట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీవర్గీకరణ కు పోరాడుతున్న మందకృష్ణ మాదిగను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన మండిపడ్డారు. వెంటనే మందకృష్ణ ను విడుదలచేసి తనపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎంఆర్‌పిస్ నాయకులు జీడి వెంకటస్వామి,రాచపల్లి స్వామి,బోయిని సమ్మయ్య, మారపల్లి శంకర్ తదితరులు ఉన్నారు.

మార్కండేయ స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

ధర్మారం,మనం న్యూస్:మార్కెండేయ స్వామి జయంతి వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాని మాలదారణ దీక్షల గురు స్వామి చిలుక నర్సప్ప పిలుపునిచ్చారు.శనివారం నందిమేడారంలోని మార్కండేయ గుడిని దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ 9వ తేది నుండి పదకొండు రోజులు పసుపు దుస్తువులు దరించి మార్కండేయ దీక్షలు చేపట్టాలని ధర్మారం పద్మశాలి సమాజ కుల పెద్దలకు కోరారు.మార్కండేయ జయంతిని ప్రభుత్వం అదికారికంగా నిర్వహించి ఆ రోజు సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి ధర్మారం మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సామల రాజయ్య,గౌరవ అధ్యక్షులు గోనె దేవయ్య,కుంట రాజు,దేవసాని సత్యం,పిట్టల కుమార్,బుదారపు వేణు,గౌడ సాంబయ్య,బౌరి సతీష్‌లు పాల్గొన్నారు.

రామగుండంలో ఘనంగా డిప్యూటీ స్పీకర్ జన్మదిన వేడుకలు

రామగుండం, జనవరి 06, మనంన్యూస్ : రామగుండంలోని జెన్‌కో ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర తొలి డిప్యూటి స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను రామగుండం జెడ్పీటీసి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన సేవలను కొనియాడారు. ఆనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటి స్పీకర్‌గా పదవి భాద్యతలు చేపట్టి అందరి మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని ఆకంక్షించారు. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ కార్పోరేటర్ నశ్రీమ్ బేగం, కుందనపల్లి సర్పంచ్ మేకల సరస్వతి, మైసయ్య, టీఆర్ఎస్ నాయకులు కందుల పోశం, మద్ది అన్వేష్, కృష్ణమూర్తి, రవిందర్, సలీం, సుదీర్, శోభన్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అనాధ పిల్లల సామూహిక జన్మదిన వేడుకలు

జమ్మికుంట -మనంన్యూస్ (జనవరి6): బాలవికాస స్వచ్ఛంధ సేవా సమితి ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని రాష్ట్ర ఆర్థిక,పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమునారెడి అన్నారు.బాలవికాస స్వచ్ఛంధ సేవా సమితి అనాధ పిల్లలకు సామూహికంగా పట్టణంలోని పాతమార్కెట్ ఆవరణంలో ఘనంగా జన్మదినవేడకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఈటెల జమునారెడ్డి హాజరై మాట్లాడారు. బాలవికాస స్వచ్ఛంధ సేవా సమితి ఎంతో పెద్దమనస్సు తో అనాధ లైన పిల్లలకు మాకు ఒకరు ఉన్నారు అనే నమ్మకం తో సామూహికంగా జన్మదిన వేడుకలను జరుపడం పిల్లల మనస్సులో ఆనందాన్ని నింపడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివ స్వచ్ఛం దఫౌండే ఏషన్ వ్యవస్థాపకులు మురహరి నరహరి ,యోగా గురువు, మార్కెట్ చైర్మెన్ పింగిలి రమేష్, కౌన్సిలర్ చందారాజు తదితరులు ఉన్నారు.

వెంటనే తాగునీటిని ఇవ్వాలని మహిళలు బిందెలతో ఆందోళన

జమ్మికుంట -మనంన్యూస్ (జనవరి6): నగరపంచాయతి పరిధిలోని 5వ వార్డు లోని మహిళలు గత పదిరోజుల నుండి నల్లానీరు రావడంలేదని ఎన్నో మార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకపోవడంతో శనివారం నగరపంచాయతి ఆవరణంలో మహిళలు బిందెలతో గంటపాటు ఆందోళన నిర్వహించారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్పందించిన నగరపంచాయతి కమీషనర్ ఆందోళన స్థలానికి వచ్చి తప్పకుండా త్రాగునీటిని ఇస్తామని చెప్పడంతో మహిళలు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ నీటిని త్రాగడానికి ,వాడుకోవడానికి కొనుక్కోవడానికి ఇబ్బందిపడే పేదప్రజలను దృష్టిలో ఉంచుకొని రెండు ,మూడు రోజులకొకసారైన నల్లానీటిని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు మహిళలు గాయత్రి కవిత,రాజేశ్వరి, సృజన, మమత, సుప్రియ, మానస, అఖిల తదితరులు ఉన్నారు.

శబరిమల వెళుతున్న అయ్యప్ప స్వాములు



మనం రిపోర్టర్ వంగల రాజు ఎల్లారెడ్డిపేట: న్యూస్: శబరిమల వెళుతున్న అయ్యప్ప స్వాములు ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి నుండి గురుస్వామి,కన్యస్వాములు,మణికంఠ స్వాములు,కత్తి స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమలకు సత్యలాల్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీను,సందీప్,సోమ్‌రాజ్,బాలు స్వామి మరికొందరు స్వాములు శబరిమలకు వెళ్లగా వారికి కుటుంబ సభ్యులు దగ్గరుండి సాగనంపారు.

ఆటో బోల్తా :ఆస్పత్రికి తరలింపు



మనం రిపోర్టర్ వంగల రాజు ఎల్లారెడ్డిపేట: న్యూస్: ఆటో బోల్తా రాజన్న సిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ సాయిబాబా ఆలయం వద్ద సిరిసిల్లా నుండి నామాపూర్ వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది.పలువురికి గాయాలు ఆస్పత్రికి తరలింపు....

ప్రాణం తీసిన నూతన సంవత్సరం విందు పార్టీ

- పరారీలో నిందితుడి కుటుంబ సభ్యులు....?
- చికిత్స పొందుతూ యువకుడు మృతి



గోదావరిఖని, జనవరి 06, మనంన్యూస్ : నూతన సంవత్సరం విందు పార్టీ ఓ యువకుడి ప్రాణం తీసింది. ఓ కుటుంబాన్ని కన్నీటి పర్యంతం చేసింది. పోలీస్ ఉన్నతధి కారులు ఎన్ని సూచనలు చేసిన నిర్లక్ష్యంగా వ్యవహారిస్తు ఉన్నతధికారుల మాటాలు లేక్క చేయకుండా చిత్తుగా మద్యం సేవించి ఓ యువకుడి ప్రాణం తీసారు. వివరాల్లోకి వేళ్లి తే... గోదావరిఖని హను మాన్‌నగర్‌లో ఇద్దరు యువ కులు చిత్తుగా మద్యం సేవించి డీజే పెట్టుకొని డ్యాన్స్‌లు చేస్తు హాల్‌చల్ సృష్టించారని పలువ ురు ఆరోపిస్తున్నారు. ఇదే సమయ ంలో అక్కడికి మల్లిఖర్జున్ నగర్‌కు చెందిన ఇరుగారాళ్ల సతీష్ అనే యువకుడు వచ్చాడు. ఈ క్రమంలో చిత్తుగా మద్యం సేవించి ఉన్న హను మాన్‌నగర్‌కు చెందిన సందీప్, రాజేందర్ అనే ఇద్దరు యువకులు అక్కడే ఉన్న సతీష్‌తో గోడవ పడి చితకబాదారు. అంతటితో అగకుండా ఇంట్లో ఉన్న బ్యాట్ తీసుకవచ్చి సతీష్ తలపై కోట్టడంతో త్రీవ గాయలైన సతీష్‌ను డిసెంబర్ 31వ తేదిన గోదావరిఖని శారదనగర్‌లోని ప్రభుత్వసుపత్రికి తన స్నేహితులు తరలించారు. ఆస్పత్రిలో పరిక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని వెంటనే కరీంనగర్‌కు తీసుకవేళ్లాలని సూచించారు. దింతో కుటుంబ సభ్యులు కరీంనగర్‌కు తరలించగా మరింత వైద్యం కోసం మళ్లి సతీష్‌ను హైదరాబాద్‌కు తరలించారు. దింతో అప్పటి నుండి చికిత్స పోందుతు శనివారం తెల్లవారుజమున మృతి చెందాడు. దింతో కొందరు వ్యక్తులు సదురు యువకు డు మృతి చెందడాని వెంటనే వేళ్లిపోమ్మని ఇంటికి వచ్చి ఉదయం చేప్పడంతో ఇంటికి తాళం వేసి సదురు నిందితుడి కుటుంబం పరారీ అయినట్లు స్థాని కులు విమర్శిస్తున్నారు. అయితే నూతన సంవత్సర వేడుకలు అందరు కుటుంబ సభ్యులతో జరుపుకో వాలని ఎటువంటి డిజేలు కాని ఇతరులకు ఇబ్బంది కలిగినటువంటి సౌండ్ బాక్స్‌లు పెట్టవద్దని పోలీస్ ఉన్నతధికారులు చేప్పిన సదురు యువకులు చిత్తుగా మద్యం సేవించి హాల్‌చల్ సృష్టించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా సరాద కోసం నూతన సంవత్సరం పార్టీ చెసుకొని ఓ యువకుడి ప్రాణం తీయడంతో మృతుని కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. మృతుని కుటుంబ సభ్యుల కన్నీటి పర్యంతమాయ్యరు. సదురు యువకులపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ కారారు.

ఎన్నికలే టార్గెట్‌గా నాయకుల సీట్ల వేట

- **పలు నియోజకవర్గంలో గ్రూపులు**
- **పోటాపోటీగా సేవా కార్యక్రమాలు**
- **పార్టీ శ్రేణుల్లో అయోమయం**
- **నాయకుల్లో పెరుగుతున్న పోటీ**

గోదావరిఖని,జనవరి 06, మనంన్యూస్ : ఎన్నికలే టార్గెట్‌గా సీట్ల వేట కోనసాగుతున్నాయ అంటే అవునానే సమాదానాలు వినిపిస్తున్నాయి. దింతో సీట్ల కోసం నాయకుల ప్రయత్నాలు ముమ్మరం చేసారనే వాదనాలు వినిపిస్తున్నాయి. నేతల మద్య కోనసాగుతున్న వ్యవహారాలు పలు రంగాల తో పాటు ప్రజల్లో చర్చలకు దారి తీస్తున్నాయి. ఇతర పార్టీల నుండి ఇంత కాలంగా వరుసగా వలసలు నెలకోన్నాయి. సీనియర్ నాయకులతో పాటు, పలువురు నాయకులు పార్టీలను వాడి ఇతర పార్టీలో చేరారు. వీరికి పోటిగా కోత్తవారు సైతం రంగంలోకి దిగడంతో ప్రస్తుతం రామగుండం నియోజకవర్గం రాజకీయంగా గందరగోళానికి గురౌవుతుందనే ఆరోపణాలు రాజకీయంగా చర్చనీయంశంగా మారింది. ఎవరికి తోచిన విధం గా వారు సేవా కార్యక్రమాలు, కార్యక్రమాలు చేస్తు ఇప్పటి నుండే ప్రచారం కోసం ప్రజల్లోకి కార్యక్ర మాల పేరుతో రంగంలోకి నాయకులు దిగుతు న్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్కడ లేని విధంగా రాజకీయంగా రామగుండం నియోజకవర్గం ప్రస్తుతం అందిరినోట చర్చనీయంశంగా సాగుతుంది. దింతో కోన్ని పార్టీల్లో సీట్ల గందరగోళానికి కూడా కారణం కావడంతోపార్టీ అధిష్టానానికి సమస్యగా మారనుందనే రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు. ఇప్పటికే రానున్న ఎన్నికలను టార్గెట్‌గా తీసుకున్న టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రతి నియోజకవర్గంలో నిత్యం నాయులతో సమావేశాలు ఏర్పాటు చేస్తు కార్యక్రమాల పేరుతో నిత్యం ప్రజల్లో నిమగ్నం అవుతున్నారు. అంతే కాకుండా గెలుపే లక్ష్యంగా టార్గెట్ పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ఆయా జిల్లాలలోని నాయకులతో సమావేశాలు, వంతనాలు జరిపి పలు నియోజకవర్గంలోని నాయకులతో చర్చలు జరిపి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. దింతో కాంగ్రెస్ పార్టీ నేతలతో కోన్ని స్థానాల్లో నేతల మద్య కీలక పోటీ తప్పదనే వాదనాలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా ఇప్పటి నుండే పలువురు నాయకులు పోటాపోటీ కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రూపులతో రంగంలోకి దిగుతున్నారు. సేవా కార్యక్రమాలు, పలు ఇతర కార్యక్రమాలతో శ్రీకారం చూడుతు న్నారు. దింతో జిల్లాతో పాటు ఇతర నియోజకవర్గంలో ఉన్న నాయకులు పార్లమెంటు, నియోజకవర్గ నాయకులలో ఎవరి చూట్టు తిరగాలో తెలియక కొందరు కార్యకర్తలు సతమా తమావుతున్నారు. ఇదంతా ఒక్క ఎత్తయితే ఇండి పెండెంట్‌గా సైతం పోటి చేయడానికి పలువ ురు నాయకులు తెరమీదకు వస్తున్నారు. దిం తో రాజకీయంగా నాయకుల మద్య ఓట్లకోసం పోటీ పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు బావిస ్తున్నారు. అయితే ఈ మద్య నాయకులు ప్రజల్లోకి వేళ్లేందుకు వివిధ సేవా కార్యక్రమాలతో ముందుకు వేళ్తున్నారనే పలువురు విమర్శిస్తున్నారు. ప్రజల్లో మళ్లి తమ పేరును పదిలం చేసుకోవడానికి లక్షల రూపాయలు వేచ్చించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే బదులు ఎంతో మంది ఆనారోగ్యంతో చికిత్స చేయించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న వారు ఎంతో మంది అని ఇలాంటి కార్యక్రమాల బదులు వారికి ఉపయోగపడే విధంగా ఎమైనా కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుటుందని పలువురు మేదావులు పేర్కోంటున్నారు. అయితే అందరి నాయకుల దృష్టి 2019 ఎన్నికలపైనే ఉంది. కాని ఓటర్లు 2019 ఎన్నికల్లో ఎవరికి తీర్పునీస్తారో....ఎవరికి పట్టం పడతారో వేచి చూడాల్సిందే.

క్రషర్లపై గనుల శాఖ అధికారులకు ఫిర్యాదు



అధికారులకు ఫిర్యాదు చేస్తున్న వృద్ధులు

హుజూరాబాద్ రూరల్, మనంన్యూస్ :మండలంలోని కొత్తప ల్లి, రంగాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిర్వహిస్తున్న క్రషర్లపై భూగర్భ గనుల శాఖ సంచాలకులు హైదరాబాద్‌కు ఫిర్యాదు చేసిన ట్లు టిఎన్ఎస్ఎఫ్ నియో జకవర్గ ఇంచార్జీ టేకుల శ్రావణ్ శనివారం తెలిపారు. ఈ ప్రాంతంలో నిర్వహిస్తున్న క్రషర్ల వల్ల దుమ్ము, ధూళీ చెలరేగి వ్యవసాయ భూముల్లో పంటలు దెబ్బతింటున్నాయని, అలాగే మితిమీరి చేపడుతున్న బ్లాస్టింగ్‌ల వల్ల సమీప గ్రామాల ఇండ్లు దెబ్బతింటూ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆయన ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఎనిమిది క్రషర్ల వల్ల వందల మంది రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి క్రషర్ యాజమానులు ఇస్తున్న మామూళ్ళతో సంతృప్తి చెంది ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ క్రషర్లపై తక్షణమే ఐఎఎస్ అధికారిచే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకొని ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

డ్రైవర్‌కు ఏడు రోజుల జైలు శిక్ష

హుజూరాబాద్ రూరల్, మనంన్యూస్ : మద్యం సేవించి లారీ నడిపిన డ్రైవర్ పాకాల తిరుపతికి హుజూరాబాద్ సెకండ్ ఎడిషన్ కోర్టు మెజిస్ట్రేట్ రాధిక శనివారం ఏడు రోజుల జైలు శిక్షను విధించింది. హుజూరాబాద్ టౌన్ వివి రమణామూర్తి శుక్రవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టగా పాకాల తిరుపతి మద్యం సేవించి లారీ నడుపుతూ పోలీసులకు చిక్కాడు. మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన పాకాల తిరుపతిని ఈ మేరకు కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ ఏడు రోజుల జైలు శిక్ష విధించినట్లు సిఐ తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత



మల్లాపూర్, జనవరి 06, మనం న్యూస్: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్నకమ్మల సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా పలువురు నాయకులు శనివారంఆయనకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు రూ 5 వేల నగదును సురేశ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుద్ర శ్రీనివాస్, నవీన్, సురేందర్ పాల్గొన్నారు.

బుగ్గారామన్న స్వామిని దర్శించుకున్న జడ్పీటీసీ తోట ఆగయ్య



విద్యుత్ స్విచ్‌ను ఆన్ చేస్తున్న జడ్పీటీసీ ఆగయ్య

వీర్నపల్లి,మనం న్యూస్ః వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామంలోని బుగ్గారామన్న దేవస్తానమునకు ముఖ్య అతిధిగా వచ్చిన ఎల్లారేడ్డిపేట్ వీర్నపల్లి,ఉమ్మడి మండలాల జెడ్‌పిటిసి తోట ఆగయ్య,స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కమీటి సభ్యులు మాట్లాడుతూ జెడ్‌పిటిసి సహకారంతో కుంభల మల్లారెడ్డి సెస్ డైరెక్టర్ ఆలయానికి కరేంట్ వైర్,పోల్స్,మంజూరు చేశారని పేర్కోన్నారు.ఆలయానికి ఇంక కొంచెం కరేంట్ పని,రోడ్,వాటర్‌ట్యాంక్ అవసరమని ఆలయకమీటి పేర్కోంది.ప్రస్తుతం చేసిన పనులలో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి లక్ష రూపాయల వరకు పని పూర్తిచేస్తామని పేర్కోన్నారు. కృష్ణరెడ్డి,అందే సుభాష్,ప్రభాకర్,పి దేవరా జు,విఠల్ నాయక్,పి సుదర్శన్,జి దేవేం దర్,శేఖర్ ఆలయ కమీటి సభ్యులు,భక్తులు సంఖ్యలో పాల్గోన్నారు.

డెత్ ఫ్రీజర్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు యాసర్ల



ఫ్రీజర్‌ను ప్రారంభించిన దశ్యం

రాంమందిర్‌ఏరియా, జనవరి 06, మనంన్యూస్ : పేదల కోరకు డెత్ ఫ్రీజర్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి నామమాత్రపు చార్జీలతో అద్దెకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో గోదావరిఖని బాపుజినగర్‌లో డెత్ ఫ్రీజర్ కేంద్రాన్ని తెలంగాణ మాదిగ స్టూడెంట్ ఫుడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు యాసర్ల తిమోతి ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో మొదటిసారిగా ప్రజలకు అందుబాటు ధరలో డెత్ ఫ్రీజర్ అద్దెకు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రం ప్రజల ద్వారా కులమత భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా డెత్ ఫ్రీజర్ కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ డెత్ ఫ్రీజర్ కావాల్సిన వారు సెల్ : 9959269365 అనే నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కాసాని శ్రీనివాస్, ఆశోక్, మహేష్, శ్రావణ్, ప్రేమ్‌కుమార్, మల్లేష్, రత్న, శ్రీను, ఆర్ముల్ల సతీష్ పాల్గోన్నారు.

ముత్యంపేటలో బాల స్వస్తీయ కార్యక్రమం



పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మల్లాపూర్, జనవరి 06, మనం న్యూస్: మండలంలోని ముత్యంపేట గ్రామంలో డీఎమ్‌హెచ్‌ఓసుగందిని ఆదేశాల మేరకు రాష్ట్రియా బాల స్వస్తీయ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్రాల్లో 0-6 సంవత్సరాల పిల్లలకు బరువు, ఎదుగుదల కొలతలనుపరీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ బాల స్వస్తీయా కార్యక్రమం మెట్‌పల్లి క్లష్టర్ వైద్యాదికారిఎంఏ హకీం మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వార గుండె సంబందిత వ్యాధులతో పాటు సుమారు 30 వ్యాదులకు సంబందించిన పరీక్షాలు నిర్వహించి వారికి అవసరమైన చికిత్సను ప్రభుత్వ పరంగా ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు శాంతారాణీ, షనీలా, అంగన్‌వాడీ టీచర్లు ఆమేటి శ్రీలత, లక్ష్మి, రాధా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

డిప్లొమా మైనింగ్ విద్యార్థులకు బీటెక్, ఎంటెక్‌లో తీవ్ర అన్యాయం

- ఆందోళనలో వేల సంఖ్యలో విద్యార్థులు
- వినతులు పట్టని మంత్రులు
- దృష్టిసారించని ప్రభుత్వం

మంచిర్యాల, జనవరి 6, (మనం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం డిప్లొమా మైనింగ్ చేసే విద్యార్థులకు బిటేక్‌లో సీట్లను కుదించి కేవలం రాష్ట్రవ్యాప్తంగా 12 సీట్లనే కేటాయించడం తీవ్ర అన్యాయమని డిప్లొమా మైనింగ్ చేసే విద్యార్థులు వాపోవుచున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మైనింగ్ డిప్లొమా విద్యార్థులు ఎంతో మంది చదువుతున్నారో, అంతే క్రమంలో బిటేక్‌లో సీట్లను కేటాయించగా, తెలంగాణ ప్రభుత్వం బిటేక్ మైనింగ్ సీట్లను 12కే కుదించడం పట్ల విద్యార్థులు జీర్ణించుకోలేకపోవుచున్నారు. డిప్లొమా మైనింగ్ చదివి ఇతర కోర్సులలో చేరేందుకు మొగ్గ చూపకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు నీరుద్యోగులుగా మారుచున్నారు. డిప్లొమా మైనింగ్ చేసే విద్యార్థులకు ఉద్యోగాలు లభించకపోవడం వల్ల ఇటు పై చదువులు చదవలేక. అటూ ఉద్యోగం దొరకకా నానా ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. మైనింగ్ చదివితే, ఉద్యోగం దొరుకుతుందని, కొండంతా ఆశతో ఎదురుచూస్తున్న తల్లిదండ్రుల ఆశలు నిరాశలవుచున్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు మైనింగ్ ఎంటేక్ కాళాశాలలను పునరుద్ధరించకపోవడంతో డిప్లొమా బిటేక్ చదివి విద్యార్థులకు బోధించేందుకు తగిన లక్చరర్లు లేక ఎంటేక్ కళాశాలలను ఏర్పాటు చేయడం లేదని విద్యార్థులు వాపోవుచున్నారు. ముఖ్యమంగా కోల్‌బెల్ట్ ప్రాంతాలైన బెల్లంపల్లి, గోదావరిఖని, కొత్తగూడెం, ఇల్లందు తదితరప్రాంతాలలో ఎక్కువ మంది విద్యార్థులు మైనింగ్‌డిప్లొమానే ఎంచుకోవడం గమనార్హం. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం మైనింగ్ బిటేక్‌సీట్లను పెంచకపోవడం మైనింగ్ కళాశాలల రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారింది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాలలో బిటేక్ మైనింగ్ సిట్లు యాథాతదంగా ఉండగా, మన రాష్ట్రంలో మైనింగ్ సీట్లను కుదించడం వల్ల బిటేక్ మైనింగ్ చదివే విద్యార్థులకు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లి లక్షలాది రూపాయాలు ఫీజులు చెల్లించాల్సి వస్తుంది. ఈ విషయాన్ని తట్టుకోలేని తల్లిదండ్రులు ఏటు పాలుపోలేకపోతున్నారు. ఇది వరకు ఇట్టి విషయంలో రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరికి, కేంద్ర విద్యాశాఖ మంత్రికి మైనింగ్, డిప్లొమావిద్యార్థులు అనేక సార్లు వినతి పత్రాలు


సీఎం కు వినతి పత్రాలు అందజేస్తున్న దృశ్యాం

అందజేసినప్పటికి ఫలితం లేకపోయిందని వాపోవుచున్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిటేక్ డిప్లొమావిద్యార్థుళు 3 సార్లు చదువులు పూర్తిచేసుకోని రోడ్లపైనే ప్రదర్శనలు చేయుచున్నారు. ఏడాదికి సుమారు 1527 మంది విద్యార్థులు నిరుద్యోగులుగా మారుచున్నారు. ఈ విషయంపై విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో వినతులు అందించనప్పటికి పట్టించుకోవడం లేదని వాపోవుచున్నారు. ఇట్టి విషయంలో కోల్‌బెల్ట్ ఎన్నికలు జరిగే సమయంలో స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవితకు సైతం మైనింగ్ బిటేక్ సీట్లు కల్పించాలని విన్నవించినప్పటకి ఫలితం శూన్యం అయ్యింది. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆరే ఈ విషయాన్ని పరిశీలించి, మైనింగ్ డిప్లొమా చదివే విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యార్థి లోకం డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో విద్యార్థులు చేయబోయే పోరాటాలకు తెలంగాణ ప్రభుత్వమే భాధ్యత వహించాల్సి వస్తుందని, మైనింగ్ డిప్లొమా విద్యార్థులు తెలియజేస్తున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిటేక్‌లో మైనింగ్ సీట్లను పెంచి విద్యార్థిలోకాన్ని ఆదుకోవాలని కోరారు. ఇట్టి విషయంలో తెలంగాణ టెక్నికల్ స్టూడెంట్స్ ఫెడరషన్ (టిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్రంలో సాంకేతిక విద్యాశాఖమంత్రి శిక్షణ సెక్రెటరీ డి.వెంకటేశ్వర్‌రావు, ఆర్‌జెడి ఎల్లయ్య, తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, ఉన్నత విద్యాశాఖ మంత్రి పాపిరెడ్డి, కేంద్రంలో మానవ వనుల శాఖ మంత్రి కె.కె.శర్మ, ఎఐసిటి వైస్ పూనియాకు సైతం వినతి పత్రాలు అందించనప్పటికి ఇంత వరకు ఏ విధమైన స్పందన లేదని విద్యార్థులు పాల్గోన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేయకపోవడంతో విద్యార్థులు అనేకమైన వ్యసనాలకు లోనవుతున్నారు. ఇంతా కీలకమైన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం విద్యావ్యవస్థపై వారికి ఉన్న నిర్లక్ష్యానికి అద్దం పట్టినట్లు కనబడుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యావ్యవస్థను పటిష్టం చేసి, ఉపాధిని కల్పిస్తానని చెప్పిన ప్రభుత్వం మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. రాష్ట్రంలో 15 నుండి 20 మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడంతో ఉన్న నాలుకకు మందు పెడితే కొండ నాలుక ఉడిపోయినట్లుగా అయినందని పలువురు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మైనింగ్, బిటేక్, ఎంటెక్ ఇంజనీరింగ్ కళాశాలలను పునరుద్ధరించాలని విద్యార్థి లోకం కోరుకుంటుంది.

బిటేక్ మైనింగ్ సీట్లను పెంచి ప్రభుత్వం ఆదుకోవాలి... టిఎస్ఎఫ్

రాష్ట్రంలో డిప్లొమా మైనింగ్ చదివే విద్యార్థులకు బిటేక్‌లో సీట్లను పెంచి ఆదుకోవాలని టెక్నికల్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు మేకల అక్షయ్ కుమార్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంతోష్ పాండే కో-ఆర్డినేటర్ పూదరి శ్రీకాంత్‌లు డిమాండ్ చేశారు. ఏడాదికి సుమారు 3 వేల మంది ప్రభుత్వ, ప్రైవేటు డిప్లొమా మైనింగ్ కళాశాలలో విద్యాను అభ్యసిస్తున్నారని పేర్కోన్నారు. ఇప్పటికి 3 బ్యాచ్‌లు సుమారు 9 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగామారిందని పేర్కోన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిప్లొమా, మైనింగ్ చదివే విద్యార్థులకు బిటేక్‌లో తగినంతగా సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

మైనింగ్ డిప్లొమా విద్యార్థులకు బిటేక్‌లో సీట్లు పెంచాలి... న్యూ ఇండియా పార్టీ డిమాండ్

మైనింగ్ డిప్లొమా చదివే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం బిటేక్‌లో తగినంతగా సీట్లు కేటాయించాలని న్యూ ఇండియాపార్టీ జాతీయ అధ్యక్షులు జె.వి.రాజు, కార్యదర్శి వి.అశోక్‌లు డిమాండ్ చేశారు. మైనింగ్ డిప్లొమా చదివే విద్యార్థులు భవిష్యత్తును ప్రభుత్వమే దెబ్బతిస్తుందని ఆవదేన వ్యక్తం చేశారు. ఒక ఏడాదికి వేలాది మంది మైనింగ్ చదివే విద్యార్థులు విద్యను పూర్తి చేసుకోగా, కేవలం 18 సీట్లకే కుదించి, వారి జీవితాలతో ఆడుకుంటుందని వారు అన్నారు. ఇటువంటి పరిస్థితి విద్యార్థులకు ఎదురుకావడం దురదృష్టకరమని అన్నారు. బిటేక్ మైనింగ్ సీట్లు కేయింపు కోసం జరిగే పోరాటాలలో తమ పార్టీ విద్యార్థులకు అండదండలుగా ఉంటుందని పేర్కోన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, డిప్లొమా మైనింగ్ చదివే విద్యార్థులకు బిటేక్‌లో తగినంతగా సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఎంటెక్ కళాశాలలు ఏర్పాటు చేయనందున భోదనకు ఇబ్బంది... రాయమల్లు లెక్చరర్

తెలంగాణ ప్రభుత్వం డిప్లొమా మైనింగ్ కోర్సులను ప్రవేశ పెట్టి, బిటెక్, ఎంటెక్ కోర్సులను రాష్ట్రంలో ఏర్పాటు చేయనందున బిటెక్ విద్యార్థులకు బొధించడంలో సిబ్బంది కరువవుతున్నారని పేర్కోన్నారు. బిటెక్ డిప్లొమా విద్యార్థులకు బొధకులు లేరనే నేపంతో తెలంగాణ ప్రభుత్వం బిటెక్ మైనింగ్ కళాశాలల


డిప్యూటి సీఎం వినతి పత్రాలు అందజేస్తున్న దృశ్యాం

రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయడం జరిగిందన్నారు. బిటెక్ మైనింగ్ విద్యార్థులకు న్యాయం జరుగాలంటే ఎంటెక్ మైనింగ్ కోర్సులను ప్రవేశ పెట్టినట్లు అయితే బోధన సిబ్బంది కరువు ఉండదని అన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని తెలంగాణలో బిటెక్, ఎంటెక్ కళాశాలను నెలకొల్పాలని కోరారు.

యువతకు ఉపాధి, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి

ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాల, జనవరి 6, (మనం న్యూస్) :

నియోజకవర్గంలో యువతకు ఉపాధి, ప్రజల మౌళిక సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కోన్నారు. మంచిర్యాల పట్టణంలో 9, 10 వార్డుల్లో శనివారం ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఎక్కువ మంది ప్రజలు తమ పిల్లలకు ఉపాధి కల్పించాలని, వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదని, విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అదే విధంగా తమ పిల్లలు ఉన్నతమైన చదువులు చదివి, ఉద్యోగం లేక ఉపాధి దొరకడం లేదన్నారు. అదే విధంగా కొంత మంది తమకు ఇండ్లులేవ ని, ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు చదువుకున్న యువత కోసం తెలంగాణ ప్రభుత్వం ఉపాధి కల్పించడంలో కృషి చేస్తుందన్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాలని అప్పటికప్పుడే సంబంధిత శాఖల అధికారులకు చరవాణీ ఆదేశాలను జారీ చేశారు.

ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ మామిడిశెట్టి వసుంధర, వైస్ చైర్మన్ నల్లా శంకర్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ యాదగిరి రావు, కౌన్సిలర్లు పానగంటి రామాదేవి-శ్రీనివాస్, తోట తిరుపతి, దెబ్బటి శ్రీనివాస్, సూపర్ బజార్ అధ్యక్షులు ఎర్రం తిరుపతి, మాదం శెట్టి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు గాదె సత్యం, అంజయ్యలతో పాటు తదితరులు పాల్గోన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

కృష్ణ మాదిగను విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతి



కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్ః ఎంఆర్‌పిఎస్ వ్యవసాయ స్థాపకుడు మందకృష్ణ మాదిగను వేంటనే చంచల్‌గూఢ జైలు నుండి వేంటనే బేషరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకులు శనివారం తహశీల్దార్ రాంమోహన్‌కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 24సంవత్సరాల నుండి శాంతియుతంగా ఎంఆర్‌పిఎస్ వర్గీకరణ కోసం నిరంతర కృషి చేస్తున్న నాయకున్ని అరెస్ట్ చేయడం అప్రజస్వామీకమాన్నారు.వేంటనే అక్రమంగా పేట్టిన కేసులను ఎత్తివేచి వేంటనే జైలునుండి విడుదల చేయాల ని,మందకృష్ణకు ఎహని జరిగిన అది ప్రభుత్వ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల రాజేందర్,విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు చల్లా రాయమల్లు,నాయకులు ఈర్లశ్రీనివాస్,మంథనిరామస్వామి పాల్గోన్నారు.

నెలాకరులోగా ఇంటిటికీ భగీరథ నీళ్ళు



తిమ్మాపూర్ ,మనం న్యూస్:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రతీ ఇంటిటికి ఈ నెల చివరికల్లా త్రాగు నీరందిస్తామని మంత్రులు ఈ టెల రాజేందర్,తుమ్మల నాగేశ్వర్‌రావులు పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండి కాలనీలోని మానేరు జలాశయం వద్ద ఇంటెక్‌వెల్ కాలనీలోని నీటి శుద్ధి ట్యాంక్‌లను మిషన్ భగీరథ వైస్ చైర్మెన్ వేముల ప్రశాంత్‌రెడ్డితో కలసి పరిశీలించారు.అనంతరం ఎల్‌ఎండిలో మిషన్ భగీరథ పనుల వద్ద అధికారులు,ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో పనుల ప్రగతిపై వైస్ చెర్మెన్ ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు.అన్ని ప్రాంతాలలో పంపు షెడ్‌ల పనులు పూర్తి చేసి ఈ నెల 15న ట్రయల్ నిర్వహించాలని ఆదేషించారు.పనుల్లో ఆలస్యమైతే ఉపేక్షించేది లేదన్నారు.ఆయా పనుల వివరాలను రోజు వారిగా ముఖ్యమంత్రి కార్యదర్శి స్మిత సభర్వాల్ స్థానిక ఎమ్మెల్యే రసమయిలకు అందించాలని అన్నారు. ముఖ్యమంత్రికి సిద్ధిపేటపై ప్రత్యే దృష్టి ఉన్నందున పనులు త్వరగా పూర్తి చేసి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సిదించాలని అన్నారు. మహమ్మదాపూర్ అటవి ప్రాంతంలో పనులు ఆలస్యమవుతున్నాయని ఎస్‌ఇ అమరేంద్ర తెలుపగా కారణాలు చెప్పకుండా సాయంత్రం వెళ్ళి చూసి సమస్యను పరిష్కరించాలని టీసి బద్ర శ్రీనివాసులు ఆదేషించారు. మిషన్ భగిరథకు సంబందించి నూతనంగా వెయ్యాల్సిన పైపులు అవసరముంటే తిరిగి కొత్త అంచనాలు వేసుకోవడానికి ఎస్‌ఇలకు అనుమతులు ఇచ్చినట్లు ప్రశాం త్‌రెడ్డి తెలిపారు.కొత్తగా చేసే పనులకు అగ్రిమెంట్ అయినవాటికి కొత్త ఎస్‌ఎస్‌ఆర్ వర్తిస్తుందని అన్నారు.ఇప్పటి వరకు తెలంగాణలో మిషన్ భగిరథ పనులకు 20 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని త్వరలో 24 వేల ఆవాసాలకు నది జలాలను శుద్ధి చేసి శుద్ధమైన జలాలను అందిస్తున్నట్లు తెలిపారు.రోడ్ల వలన కొంత మేరకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎస్‌ఇ తెలుపగా అధికారులు సంయుక్తంగా పని చేసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు.ఈ కార్యక్రమంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని ఈటెల రాజేందర్ అన్నారు.ఇంటిటికి త్రాగు నీరందించే వరకు ఓట్లు అడగమని ముఖ్యమంత్రి ఇచ్చిన మాట మేరకు కట్టుబడి ఉన్నామని జనవరి నెలాకరులోగా ఇంటింటికి త్రాగు నీరందిస్తామని మంత్రి ఈటెల స్పష్టం చేశారు.మిషన్ భగిరథ పనులు చాలెంజ్‌గా చేస్తున్నామని గ్రామాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు స్థానిక ఎమ్మెల్యేలు ప్రతి నెల సమీక్ష సమావేవాలు నిర్వహించాలని తెలిపారు.మొదటి విడత క్రింద పూర్తి స్థాయిలో నీరందించగా రెండవ విడతలో నీటిని వర్షాకాలంలో పూర్తి చేస్తామని అన్నారు.రెండవ ఫేజ్ క్రింద పాత పైపులైన్ స్థానంలో కొత్త వాటిని అమర్చి మిగిలిన పనులు పూర్తి చేసి అందరికి నీరందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్,రసమయి బాలకిషన్,ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు,చైర్ పర్సన్ తుల ఉమ ,ట్రెని ఐఎఎస్ ప్రావిణ్య తదితరులు పాల్గొన్నారు.



పేద కుటుంబానికి చేయూత



మందమర్రి, జనవరి 6 (మనం న్యూస్)ః కుటుంబ పెద్దను కోల్పోయిన నిరుపేద కుటుంబానికి స్టూడెంట్ మేనెజ్ మెంట్ కమిటి (ఎస్.ఎమ్.సి) సభ్యులు ఆర్ధిక సాహయాన్ని అందించి చేయుత నిచ్చారని ఆదర్శ పాఠశాల ప్రధానోపాద్యాయులు గణెష్ ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం స్దానిక ఆదర్శ పాఠశాలలో విధ్యనభ్యసిస్తున్న విక్రమ్‌నాథ్ 7వ తరగతి అజయ్‌కుమార్ 8వ తరగతి, తన తండ్రి పోలంపల్లి రమేష్ గత నవంబర్ మాసంలో మండలంలోని మామిడిగట్టు గ్రామంలో ఒక దశదిన కర్మలో ఒక మహిళ చెరువులో మునిగి పోతున్న క్రమంలో ఆమేను రక్షించే ప్రయత్నంలో ఆమెతో పాటు పోలంపల్లి రమేష్ కూడ మృతి చెందటంతో తన కుటుంభం పేదరికంలో ఉన్న వారి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్యేష్యం స్టూడెంట్ మేనెజ్ మెంట్ కమిటి ఆద్వర్యంలో విధ్యార్ధులు,ఉపాద్యాయులు తమ వంతుగా విరాళాలు 16200 రూపాయలు సేకరించి పోస్టాఫిస్ లో డిపాజిట్ చేసి పోలంపల్లి రమేష్ బార్య రాజ్యలక్ష్మికి ఫిక్సిడ్ బాండ్ అందజేయటం జరిగిందని తెలిపారు.ఆర్ధికంగా సాహకరించిన విద్యార్ధులను, ఉపాద్యాయులను ఆదర్శ పాఠశాల ప్రధానోపాద్యాయులు గణెష్ కృతజ్ఞతలు తెలిపారు.

అగర్వాల్ మృతికి సంతాపంగా వస్త్ర వ్యాపారాలు బంద్

బెల్లంపల్లి టౌన్, జనవరి 6, (మనం న్యూస్) ః బెల్లంపల్లి పట్టణంలోని వస్త్ర వ్యాపారంలో అగ్రగామిగా నిలిచి, ఎంతో కృషి చేసిన బాంబేడయింగ్ షాప్ యాజమాని రతన్‌లాల్ అగర్వాల్ అకాల మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ సోమవారం పట్టణంలో వస్త్ర వ్యాపారులు బంద్‌నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వేదిస్తే సమాచారం ఇవ్వండి

బెల్లంపల్లి టౌన్, జనవరి 6, (మనం న్యూస్) ః కళాశాలలో విద్యార్థినిలను ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే షీటీం పోలీసులకు సమాచారం అందిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ ఎఎస్సై గంగారావు అన్నారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో షీటీంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ షీటీం ద్వారా చేస్తున్నా కార్యకలపాలు, వేధింపుల నుండి రక్షణ పొందే విధానాలు, వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్ లక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ శంకర్‌నారాయణ గౌడ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

దళితులపై దాడులను అరికట్టాలి

జన్నారం, జనవరి 6, (మనం న్యూస్) ః దళితులపై, గిరిజనులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని సిపిఎం మండల కార్యదర్శి పోతు శంకర్ డిమాండ్ చేశారు. శనిఆరం మండలంలోని దేవుని గూడ, కామన్‌పెల్లి గ్రామాల్లో టిమ్యాస్ ఆధ్వర్యంలో పర్యటించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ జనవరి 11,12 తేదిల్లో స్థానిక సమస్యలపై టిమ్యాస్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. జనవరి 16 నుండి 19వ తేది వరకు రిలే దీక్షలు చేపడుతామని, వీటిలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సిపిఎం నాయకులు బుచ్చన్న, లింగన్నలు పాల్గొన్నారు.



చేతి పంపు పనులు ప్రారంభం



దండేపల్లి, జనవరి 6, (మనం న్యూస్) : దండేపల్లి మండలం చింతపల్లిలో శనివారం చేతి పంపు పనులను జెడ్పీటిసి యశ్వంత్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గడ్డం శ్రీనివాస్ ప్రారంభించారు. ఎమ్మెల్యే నిధుల నుండి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేతి పంపుల నిర్మాణాలు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ లింగంపెల్లి రాజు, ఉప సర్పంచ్ గోర్ల మధు, నాయకులు జానార్ధన్, తిరుపతి, పొచన్నలు పాల్గోన్నారు.

మరుగుదొడ్లను పరిశీలించిన ఎంపీడివో

కొటపల్లి, జనవరి 6, (మనం న్యూస్): కొటపల్లి మండలంలోని ఎదులబందం, దోయలపల్లె గ్రామంలో ఎంపీడివో రవీంద్రనాథ్ మరుగుదోడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరికి అవసరమని తెలిపారు. అలాగే ప్రభుత్వం తరుపున ఆగిన బిల్లులను వెంటనే అమలు అయ్యేలా చూస్తామని తెలిపారు. ఎవరైతేమరుగుదొడ్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారికి ప్రభుత్వం తరుపన వచ్చే సదుపాయాలను కోల్పోతారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపివో వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

రతన్‌లాల్ అగర్వాల్‌మృతికి బీజేపీ సంతాపం

బెల్లంపల్లి టౌన్, జనవరి 6,(మనం న్యూస్) ః బెల్లంపల్లి పట్టణానికి చెందిన వస్త్ర వ్యాపార వేత్త రతన్‌లాల్ అగర్వాల్ మృతికి బిజేపి పార్టి పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. రతన్‌లాల్ వ్యాపార వేత్తగానే కాకుండా భారతీయ జనతా పార్టీలో అనేక ఉద్యమాలు చేశారని ఆయన పేర్కోన్నారు.

అనుమతిలేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

దండేపల్లి, జనవరి 6, (మనం న్యూస్) ః దండేపల్లి మండలంలో ఎలాంటి అనుమతి లేకుండా కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు దుంపల రంజిత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దండేపల్లి ఎంఈవో బొలిశెట్టి రాజయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రీప్రైమరికి అనుమతి లేకున్నా కొనసాగిస్తున్నారని వీటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ సంఘం నాయకులు సాయిక్రిష్ణ, చిన్న, రాజు లు పాల్గోన్నారు.

దేవునిగూడలో గ్రామసభ



జన్నారం, జనవరి 6, (మనం న్యూస్) ః మండలంలోని దేవునిగూడ గ్రామంలో శనివారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న సర్పంచ్ గవ్వల లక్ష్మీ మాట్లాడుతూ మరుగుదోడ్లు లేని కుటుంబాలు తప్పకుండా నిర్మించుకోవాలని కోరారు. మరుగుదోడ్లు నిర్మించకుంటే ప్రభుత్వం రూ.12 వేలు మంజూరుచేస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతనంగా ఇళ్లు నిర్మించుకుంటున్న వారు ఇంటి ముందు ఇంకుడు గుంత నిర్మించుకోవాలని పంచాయితీ అభివృద్ధికి గ్రామ ప్రజలు తప్పకుండా ఇంటి పన్ను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌతమ్, ఫిల్డ్ అసిసెంట్ రాజు, వార్డు సభ్యులు పాల్గోన్నారు.

రంగస్థల కళాకారులకు రాష్ట్ర స్థాయి అవార్డు



అవార్డును అందజేస్తున్న దృశ్యం

హుజూరాబాద్ రూరల్, మనంన్యూస్ : పౌరణీక రంగ స్థల రంగంలో ప్రతిభ కనబర్చిన హుజూరాబాద్ ప్రాంతానికి చెందిన ఇద్దరు కళాకారులకు రాష్ట్ర స్థాయి సావిత్రి భాయి పూలే అవార్డు లభించింది. సావిత్రి భాయి సంక్షేమ సంఘం వారు హన్మకొండలో జరిగిన ఓ కార్యక్రమంలో హుజూరాబాద్ మండలం జూపాక గ్రామానికి చెందిన కేతిరి సుధాకర్‌రెడ్డి, ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన పోలోజు శంకరాచారిలకు అవార్డులను ప్రధానం చేశారు. వీరిరువురు రంగ స్థలంపై పౌరాణిక పాత్రలు వేసి మెప్పించిన గొప్ప నటులు, అనేక పాత్రలు వేయడమే కాకుండా వాటిలో జీవించే వారని వీరి ప్రతిభను మెచ్చి ఈ అవార్డులను ప్రధానం చేశారు. వీరికి అవార్డు రావడం పట్ల పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

బాధ్యులను వదిలిపెట్టం..

బెజ్జూర్ జనవరి 06 మనం న్యూస్ : పులిచర్మం మాయం అయిన దానిపి సమగ్ర విచారణ చేపడుతున్నామని, దీనికి భాధ్యులైన వారు ఎంతటివారైన వారిని వదిలిపెట్టేది లేదని డిఎఫ్‌వో లక్ష్మణ్‌రంజీత్ అన్నారు. శనివారం బెజ్జూర్ మండల కేంద్రంలోని అటవిశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం బెజ్జూర్‌లో పులిచర్మం సీజ్ చేయడం జరిగిందని, సీజ్ చేసిన చర్మాన్ని సెక్షన్ అధికారి వేణుగోపాల్ కస్టడిలో ఉన్న పులిచర్మం ఒక గదిలో భద్రపర్చడం జరిగిందన్నారు. గత ఎనిమిది నెలల క్రితం బీట్ అధికారి సస్పెండ్ అయ్యారని, సెక్షన్ అధికారి వేణుగోపాల్ సస్పెండ్ అవ్వడంతో సెక్షన్ భాద్యతను మరో సెక్షన్ అధికారికి అప్పగించామని ఆయన తెలిపారు. మరోకరికి చార్జ్ ఇచ్చే సమయంలో పులిచర్మం కనిపించడం లేదనే విషయం వెలుగులోకి వచ్చినట్లు ఆయన తెలిపారు. భద్రపరిచిన చోట పులిచర్మం లేదని తెలిసిందన్నారు. దీనిపై ఇప్పటికే ఎస్పీకి తెలియజేశామని ఆయన తెలిపారు.దీనికి భాద్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు పులిచర్మం భద్రపరిచన ప్రాంతాన్ని పరిశీలించారు. చర్మంతో భద్ర పరిచిన గోనే సంచి ఉన్నప్పటికి అందులో ఉన్న పులిచర్మం లేదు. మార్కెట్‌లో పులిచర్మం 60 నుండి 70 లక్షల విలువ ఉంటుందని అంచన. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డివో నర్సింహరెడ్డి, ఎఫ్ఆర్‌వో రాంమోహన్ ఉన్నారు.

కబడ్డీ క్రీడాకారునికి సన్మానం



క్రీడాకారుడు మల్లారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

చందుర్తి, జనవరి 6, మనం న్యూస్ః చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కబడ్డీ సీనియర్ క్రీడాకారుడు ముస్కు మల్లారెడ్డి జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరచగా మల్లారెడ్డిని ఆల్ఇండియా కబడ్డీ అసోషియేషన్ మాజీ కార్యదర్శి, తెలంగాణ కబడ్డీ అసోషియేషన్ కార్యదర్శి జగదీష్ యాదవ్ సన్మానించారు. మల్లారెడ్డి మండల స్థాయి నుండి జిల్లా స్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. ఇటీవల కర్నాటక రాష్ట్రంలోని మాండియా జిల్లాలో జాతీయ స్థాయి సీనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచగా ఆయనను సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోషియేషన్ కార్యదర్శి సంపత్‌రావు పాల్గొన్నారు. కబడ్డీ క్రీడాకారుడు మల్లారెడ్డిని మండల ప్రజాప్రతినిధులు అభినందించారు.

డయల్ 100 సేవలకు సత్వర స్పందన



గోదావరిఖని,జనవరి 06, మనంన్యూస్ : రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల శాంతి భద్రత సమస్యలపై సత్వర స్పందన, పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన డయల్ 100 సేవలకు మంచి స్పందన వస్తుందని శనివారం రామగుండం సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్ ఒక ప్రక టనలో తెలిపారు. తగాదాలు, రమాదారి ప్రమాదాలు, అసాంఘీక కార్యకలాపాలు, ఆపద సందర్భలలో డయల్ 100ను ప్రజలు ఉపయోగిస్తున్నారని తెలిపారు. డిసెంబర్ నెలలో 1862 అత్యవసర పిర్యాదులు అందడం జరిగిందని తెలిపారు. దినిలో వాటిపై సంబందింత పోలీస్‌స్టేషన్‌లకు సమాచారం అందించి సమస్యలను పరిష్కారించామని అన్నారు. ఇందులో 78 ఎఫ్ఐఆర్‌లు నయోదు చేసినట్లు పేర్కొన్నారు. శారీరకమైన నేరాలకు సంబందించిన 182 పోన్స్‌కాల్స్‌కు 13కేసులు నమోదు చేసామని, మహిళలపై జరిగే నేరాలకు సంబందించిన వాటిలో 151 కాల్స్‌కు 02 ఎఫ్ఐఆర్‌లు చేసామని, రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు సంబందించిన వాటిలో 571 కాల్స్ రాగ 52 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే స్థిర చర ఆస్థి నేరాలకు సంబందించి 25 కాల్స్ రాగ 01 ఎఫ్ఐఆర్ అయిందని, ఆత్మహత్య, ఆత్మహత్యయత్నం సంబందించి 159 కాల్స్ రాగ 10 ఎఫ్ఐఆర్‌లు చేసామని, ఇతర నేరాలకు సంబందించి 768 కాల్స్ రాగ ఎఫ్ఐఆర్‌లు ఏమి నమోదు కాలేదని తెలిపారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూం ఇంచార్జ్ శ్రీనివాస్, ఎస్.ఐ శ్యామ్‌సుందర్, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, బాస్కర్, ఐటి కోర్ ఇంచార్జ్ రాము, పీసీలు సత్యనారయణ, సంపత్, అనిల్, సతీష్, సత్తయ్య బాలకృష్ణలను అభినందించారు.

ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం హర్షనీయం

– వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల్‌రెడ్డి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ కొండాల్‌రెడ్డి

హుజూరాబాద్ రూరల్, మనంన్యూస్ : ఝాన్సీ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో హన్మకొండలోని లక్ష్మీనర్సింహ్ ఆసుపత్రి వారు మండలంలోని ఇప్పలనర్సింగాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం హర్షనీయమని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన గ్రామంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ... నేడు మహిళలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వేధిస్తుందని, దీని వల్ల ఎందరో మహిళలు మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మరణాలన్ని వైద్యంలో నివారించవచ్చునని దీనిపై మహిళలు అవగాహన కల్గి ఉంటే చాలా మంచిందన్నారు. లక్ష్మీనర్సింహ్ ఆసుపత్రి గైనాకాలజిస్టు వైద్యురాలు సంధ్యారాణి మాట్లాడుతూ... సర్వేకల్ క్యాన్సర్, స్క్రీనింగ్ పరీక్షల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఆదివారం ఉచితంగా తమ ఆసుపత్రిలో గైనాకాలజిస్టుచే పాప్ స్మియర్ పరీక్ష ఉచితంగా నిర్వహిస్తామన్నారు. అలాగే క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్త వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గురువారం గర్భసంచి, రొమ్ము క్యాన్సర్ స్క్రినింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి వైద్యులు సలహాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు దండ విక్రమ్‌రెడ్డి, వైద్యులు సునితారాణి, నిఖత్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు విజయలక్ష్మీ, సభ్యులు ఉషానందిని, వైద్యులు పద్మజారావు, పద్మజా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే

హుజూరాబాద్, మనంన్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలన్ని ప్రభుత్వ హత్యలేనని హుజూరాబాద్ జెఎసి కన్వీనర్ అవునూరి సమ్మయ్య అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రావుపల్లి, తోకలపల్లి, బొత్తలపల్లి గ్రామాల్లో జెఎసి నాయకులు పర్యటించి ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాల నుండి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఉండవని చెప్పిన ప్రభుత్వం రాష్ట్రం ఏర్పడిన అనంతరం జరిగిన రైతు ఆత్మహత్యలన్నిటికి భాద్యత వహించాలని డిమాండ్ చేశారు. రైతు ఆత్మహత్యల విషయంలో కొందరు ప్రభుత్వ పెద్దలు రైతు ఆత్మహత్యలుగా నమోదు కాకుండా సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సక్రమంగా అమలు చేసే విధంగా అధికారులకు స్వేచ్చనివ్వాలని కోరారు. భాదిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు చేపట్టి సంబంధిత కుటుంబాలలో అర్హులైన వారికి ఉపాధి కల్పించాలని కోరారు. పిల్లలకు చదువుకునేంత వరకు ఉచిత విద్యను ప్రభుత్వపరంగా అందించాలన్నారు. ఈ పర్యటనలో జాక్ జిల్లా కో-కన్వీనర్ వంగల హన్మంత్‌గౌడ్, మహేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించండి



వీర్నపల్లి,మనం న్యూస్ః వీర్నపల్లి మండలంలోని అంబేద్కర్ నగర్ కాలనిలో బెస్త శివరాజవ్వ ఇంటినుండి,జంగం అంజయ్య ఇంటి వరకు నూతనంగా సీసీ రోడ్డు 50 వేల రూపాయలతో ఎస్‌సి షబ్ ప్లాన్ నిధుల నుండి చేపట్టి నిర్మించారు.కాని పనులలో ఏమాత్రం కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించారు.ఇసుక కంకర ఎక్కువ చేసి క్రింద ప్లాస్టిక్ కవర్ లేకుండా సిమెంట్ తక్కువచేసి ఏమాత్రం పినిషింగ్ లేకుండా చేశారు.శనివారం రోజు కాలనివాసులు పరిశలించారు.ఇలాంటి పనులకు బిల్లులు ఎలాయిస్తారని పనులలో నాణ్యతలేని వాటిని ఎందుకు నిర్మిస్తున్నారని కాలనివాసులు అవేదన వ్యక్తం చేశారు.

ఘనంగా తిరుపతిరెడ్డి వర్థంతి వేడుకలు



తిరుపతిరెడ్డి స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

చందుర్తి, జనవరి 6, మనం న్యూస్ః చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గడ్డం తిరుపతిరెడ్డి 9వ వర్దంతి వేడుకలను బండపల్లి గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన స్థూపం వద్ద గ్రామప్రజా ప్రతిని ధులు, ప్రజలు నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్కం మల్లేశం, మాజీఎంపిపి గడ్డం రవీందర్‌రెడ్డి, నాయకులు లింగంపల్లి బాబు, న్యాత జార్జి, దాసు, కొండ లక్ష్మణ్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మల్యాల గంగనర్సయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

కామబాపు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ సతీష్



కోటపల్లి, జనవరి 6, (మనం న్యూస్) : కొటపల్లి మండలంలోని అన్నారం గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన కామబాపు కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్సీ పురాణం సతీష్ పరామర్శించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి అన్ని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ వెంట ఎంపీపీ గట్టు గౌడ్, చెన్నూర్ సర్పంచ్ సాధన బోయిన క్రిష్ణ, గుర్రం రాజన్న, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్‌ను పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తా





జగిత్యాల/ వెల్గటూర్, జనవరి 06(మనం న్యూస్)ః ఉమ్మడి కరీంనగర్ జిల్లాను గొప్ప పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖామంత్రి ఈటె రాజేందర్ అన్నారు. శనివారం వెల్గటూర్ మండ లం కోటిలింగాలలో బోటింగ్‌ను మంత్రి ప్రారంభి ంచారు.ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ కోటి లింగాలకు ఎంతో చరిత్ర ఉందని, తెలుగు మహాసభల్లో, కోటిలిం గాల, బొమ్మలమ్మ గుడిని ప్రస్తావించని కవి లేడని, తెలుగు కంఠ పద్యం పుట్టింది కరీంనగ ర్‌లోనే నని అన్నారు.గతంలో దోదావరి అంటే రాజమహేంద్రవరం అని, కృష్ణా అంటే బెజవాడ అనే భావన వుండేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక తెలంగాణలో గోదావరి, కృష్ణా నదుల ప్రాముఖ్యం ప్రజల్లో తెలిసిందని కొన్ని వందల కిలో మీటర్లు గోదావరి తెలంగాణాలో ప్రయాణి స్తుందని, బాసర, ధర్మపురి లాంటి పుణ్యక్షేత్రాలు ఉన్నాయని అన్నారు.రాబోయే కాలంలో తెలంగాణ పొలాలకు నీళ్ళిచ్చే అడ్డా కరీంనగర్ జిల్లా కానుం దని మంత్రి అన్నారు.గ్రామ గ్రామాల్లో ఉన్న సమస్యల పట్ల పూర్తి అవగాహణ ఉందని, ధరఖాస్తు పెట్టకముందే సమస్యలు పరిష్కారం అవుతున్నట్లు ఆయన తెలిపారు.ఎస్సారెస్పీ 1963లో కడితే కోటిలింగాల, ధర్మపురిలోని పంట పొలాలకు నీరు రాలేదని, ఎల్లంపల్లి ప్రాజెక్టుతో ఎడారిగా మరిన పంట పొలాలకు నీరిచ్చి జీవం పోశార న్నారు.గుళ్ళకు, భక్తికి నిలయం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అని, పర్యాటక అభివృద్ధి వందల, వేల కోట్లయిన ఖర్చు చేస్తామని, ఈ ప్రాంతంలో గెస్ట్ హౌజ్ రెస్టారెంట్లు, ఇంకా బోట్ల ఏర్పాటుకు చర్య లు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్నో రోజుల కల బోటింగ్ నేటితో తీరిందని అన్నారు. శాత వాహనుల మొదటి రాజధా ని కోటిలింగాల అని, శాతవాహనులు 400 ఏండ్లు ఏకధాటిగా పాలించారన్నారు.గతంలో దేవాలయాలకు నేరుగా నిధులిచ్చి అభివృద్ధి పర్చిన దాఖలాలు లేవని అన్నారు.గత పుష్కరాల్లో 50 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిం చారన్నారు. సౌకర్యాలు మెరుగు పర్చాలని, ప్లాట్‌ఫాం నిర్మాణ ం, రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రస్తుతం శాతకర్ణి, పౌలోమి బోట్లు వచ్చాయని, రానున్న రోజుల్లో బోట్లను పెంచుతా మన్నారు.భద్రతకు అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్ళ ను సిద్దంగా వుంచా లని, సాంకేతిక సిబ్బందిని ఏర్పా టు చేయాలని, ఇంకా గొప్పగా అభివృద్ధి పర్చా లని అన్నా రు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా|| ఎ.శర త్ మాట్లా డు తూ శాతవాహనుల కాలంలో కళ కళలా డిన విధానికి ఇంకా గొప్పగా ఈ రోజు కోటిలింగాల కళకళలాడుతున్నట్లు తెలిపారు.గోదావరి పర్యాటక ప్రదేశం ఇక్కడి నుం డి మొదలు అవుతున్నట్లు తెలిపారు.కోటి లింగాల, ధర్మపురి, రోళ్ళవాగు, పొలాస, జగిత్యాల ఖిలా, కొండగట్టు, వేముల వాడలకు వెళ్ళే విధంగా ఒక సర్క్యూట్ అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపా రు.పర్యాటకులు ఉల్లాసంగా గడిపే విధం గా పార్కులు, పార్కింగ్ స్థలాలు, అభివృద్ధి పర్చ ను న్నట్లు తెలిపా రు.పర్యాటక రంగ అభివృద్ధితో జిల్లా మరింతగా అభివృద్ధి చెందనున్నట్లు ఆయన తెలిపారు.పలు ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉన్నట్లు ఆయన తెలిపా రు.ఈకార్యక్రమంలో జడ్పీచైర్మెన్ తుల ఉమ, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఈద శంకర్‌రెడ్డి, జగిత్యాల ఆర్డీఓ నరేందర్, జిల్లా పర్యాటకాధికారి వెంకటేశ్వ ర్‌లు, జిల్లా గ్రంధాలయాలసంస్థ చైర్మెన్ కె. చంద్రశేఖర్‌రావు, వెల్గటూర్ ఎంపీపీ పునుగోటి శ్రీనివాసరావు, కోటిలింగాల సర్పంచ్ కవిత, ఎం పీటీసీ శంకరయ్య, ఆలయ చైర్మెన్ నారాయణ రావు, ధర్మపురి నియోజకవర్గ ఎంపిపిలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

యజమానులు కిరాయిదారుల

వివరాలు తెలుసుకోవాలి

- కరీంనగర్ వీబీ కమలాసన్‌రెడ్డి



మాట్లాడుతున్న వీబీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ బ్యూరో,మనం న్యూస్ః అసాంఘిక,అక్రమ కార్యకలాపాల నియంత్రణకు యజమానులు కిరాయిదారుల వివరాలను తెలుసుకోవాలని కరీంనగర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు.కిరాయిదారుల వివరాలకు సంబంధిచిన ధరఖాస్తు ఫారాలు కమీషనరేట్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌లలో ఉన్నాయని,నిమిషాల వ్యవధిలో పోలీస్‌శాఖ ఉచితంగా అందిస్తుందని చెప్పారు.శనివారం నాడు కరీంనగర్‌లోని విద్యానగర్‌లో పోలీసులు కార్టన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.ఉదయం 5గంటల నుండి 8గంటల వరకు ప్రతి అనుమానిత,ఇళ్ళలో సోదాలు నిర్వహించారు.అనంతరం పోలీస్ కమీషనర్ విబి కమలాసన్ రెడ్డి కాలనీ వాసులతో మాట్లాడుతూ యజమానులు కిరాయిదారుల వివరాలు తెలుసుకోలేకపోయినట్లయితే అసాంఘిక అక్రమ కార్యకలాపాలు కొనసాగే ప్రమాదముందన్నారు.కరీంనగర్‌లోనే ఒక ఇంట్లో కిరాయికి ఉండి,గతంలో చొప్పదండిలో బ్యాంకు దొపిడికి పాల్పడిన ఉగ్రవాదుల సంఘటనను ఈసందర్బంగా ఉదహరించారు.పలు ప్రాంతాల్లో వ్యభిచారం కొనసాగుతున్న సంఘటనలు కూడా వెలుగుచుస్తున్నాయని చెప్పారు.కమీషనరేట్‌లోని ప్రజలు సురక్షితంగా ఉండేందుకు పోలీసులు తీసుకుంటున్న ముందస్తు చర్యలకు తమవంతు సహకారం అందజేయాలని కోరారు.రేయింబవళ్ళ నిఘానేత్రంలో కమీషనరేట్ ఉండేందుకు పోలీస్‌శాఖ కృషిచేస్తోందని,కరీంనగర్‌లో 10వేలు,కమీషనరేట్ వ్యాప్తంగా 50 వేల సిసి కెమరాల ఏర్పాటు లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.అనుమానితుల ప్రతి సిసి కెమెరాతో నిక్షిప్తం అయినట్లయితే నేరస్థుల గుండెల్లో గుబులు రేగి ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఉంటాయని చెప్పారు.సిసి కెమెరాల సహయంతో ఈమధ్యకాలంలో కరీంనగర్‌లో 32 నేరసంఘటనలను చేధించామని పేర్కొన్నారు.కమీషనరేట్ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న సిసి కెమరాలను కమాండ్ కంట్రొల్‌నకు అనుసంధానం చేస్తూ,రేయింబవళ్ళు కదలికను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.డ్రొన్ కెమెరాల వినియోగంతో అసాంఘిక కార్యకాలాపాలకు అడ్డుకట్టవేయడంతో పాటు ట్రాఫిక్ క్రమబద్దీకరణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నేరుగా పోలీస్ స్టేషన్లకు రాకుండా అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సమాచారం అందించేందుకు హాక్ ఐ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని చెప్పారు.స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్న ప్రతి పౌరుడు హాక్‌ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొవాలని సూచించారు.ఈసందర్బంగా సరైన దృవపత్రాలు లేని 35 ద్విచక్ర వాహనాలు,రెండు ఆటొలను స్వాధినం చేసుకున్నారు.

‘మనం’ వార్తకు స్పందన



హద్దురాళ్లను తొలగిస్తున్న అధికారులు

వేములవాడ, జనవరి 6, మనం న్యూస్ః నూతనంగా ఏర్పడ్డ రుద్రంగి మండల కేంద్రంలో అనుమతి లేకుండా రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వహి స్తుండగా '' గ్రామాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం జోరు'' అనే కథనం ఈ నెల 2న మనం దినపత్రికలో ప్రచురిథం కాగా స్పందించిన గ్రామపంచాయితీ అధికారులు అక్రమ రియల్‌ఎస్టేట్ స్థలాల వద్దకు చేరుకొని హద్దు రాళ్లను తొలగించారు. గ్రామంలో ఇందిరాచౌక్‌లో, ఎల్ల మ్మ ఆలయం ప్రాంతంలో వ్యవసాయ భూములను రియల్‌ఎస్టేట్‌గా మార్చి ప్లాట్లను విక్రయిస్తుండగా ఇట్టి కథనం మనంలో ప్రచురితమైంది. స్పందించిన జిల్లా పంచాయితీ అధికారులు కొరడా జులిపించడంతో ఈవోపీఆర్డీ శైలజారాణి, పంచాయితీ కార్యదర్శి నరేష్ బృందంతో శనివారం హద్దురాళ్లను తొలగించారు. ఈ సందర్భంగా కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జీవోనెం 29 ప్రకారం గ్రామాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం నిర్వహించే వారు తప్పకుండా గ్రామపంచా యితీకి ఎకరాన 4 గుంటలు రిజిస్ట్రేషన్ చేయించి లేఅవుట్ తీసుకోవాలని, అలాగే నాల కన్వర్షన్ కోసం రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకొని ప్లాట్లను విక్రయించాలన్నారు. రుద్రంగిలో రియల్‌ఎస్టేట్ వ్యాపా రానికి ఎలాంటి అనుమతి లేవని ఆయన తెలిపారు. అనుమ తిలేని ప్లాట్లను ఎవరు కొనుగోలు చేయవద్దని సూచిం చారు. దీనిపై గ్రామంలో దండోరా వేయించి ప్లెక్సీల ద్వారా ప్రచారాన్ని చేపడతామన్నారు. ఒక వేళ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.